RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 02 సంచిక : 358 బుధవారం 19-11-2025 పేజీలు : 8

## బీఆర్ఎస్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదన్న కవిత



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ పార్టీపై, తన రాజకీయ భవిష్యత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌తో తనకు ఇప్పుడు ఎలాంటి సంబంధం లేదని, కుట్రపూరితంగా తనను, తన కుటుంబాన్ని పార్టీకి దూరం చేశారని ఆరోపించారు. ప్రస్తుతానికి కొత్త రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేశారని, ఆ పార్టీతో తన బంధం తెగిపోయిందని కవిత తేల్చిచెప్పారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరరావును పార్టీ వదులుకోవడమే బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణమని విశ్లేషించారు. తుమ్మల లాంటి నేతను దూరం చేసుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పని అన్నారు.

## మావోయిస్టు కీలక నేత

# హిడ్మా మృతి...

- నిర్ధారించిన పోలీసులు
- మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో హిడ్మా, ఆయన భార్య రాజే సహా మొత్తం ఆరుగురు మావోయిస్టులు మృతి



మావోయిస్టు అగ్రనేత మడ్వి హిడ్మా ఏపీలో జరిగిన భారీ ఎన్ కౌంటర్ ల మరణించడం తెలిసిందే. ఇటీవల హిడ్మాను లొంగిపోవాలని కోరుతూ ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ ముఖ్యమంత్రి విజయ్ శర్మ స్వయంగా ఆయన తల్లితో కలిసి భోజనం చేసిన సరిగ్గా 8 రోజులకే, భద్రతా బలగాల చేతిలో హిడ్మా హతమయ్యాడు. మావోయిస్టు ఉద్యమానికి ఇది గట్టి ఎదురుదెబ్బ.ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏవోబీ)లోని అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం 6:30 నుంచి 7:00 గంటల మధ్య భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు, సెంట్రల్ కమిటీ సభ్యుడు మడ్వి హిడ్మా, అతని భార్య రాజే, నలుగురు గన్‌మన్‌లు మృతి చెందినట్లు ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ అదనపు డీజీ మహేశ్ చంద్ర లడ్డా మీడియాకు వెల్లడించారు.

2

## దేశానికి పెద్దన్నగా నరేంద్ర మోదీ సహకరిస్తే

# అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి

-తెలంగాణ ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరిన ముఖ్యమంత్రి

-ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్న రేవంత్ రెడ్డి

-ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి





దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హెూటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

2




## బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని ఈసీ రూపించుకోవాల్సిందే

బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) వెంటనే నిరూపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈసీ నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తీవ్ర విచారకరంగా ఉందని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీకి పాల్పడేందుకు ఒక అస్త్రంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఈసీ దుర్వినియోగం చేస్తోందన్నారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ జరుగుతున్న 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఆఫీస్ బేరర్లతో మంగళవారం దిల్లీలో ఖర్గే భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్, ఆయా రాష్ట్రాలు/యూటీల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఐసీసీ ఇంఛార్జ్‌లు, ఏఐసీసీ కార్యదర్శులు, సీఎల్పీ నేతలు పాల్గొన్నారు. ఈ వివరాలతో ఎక్స్ వేదికగా ఖర్గే ఓ ట్వీట్ చేశారు.'ఈసీ మౌనంగా సహకరిస్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది'

'12 రాష్ట్రాలు/యూటీలలో ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న తీరుపై మేం పార్టీపరంగా సమీక్ష నిర్వహించాం. ఓటర్ల జాబితా సమగ్రత దెబ్బతినకుండా చూడటానికి మేం కట్టుబడి ఉంటాం. దీనిపై ఎలాంటి సందేహమూ అక్కర్లేదు. ప్రజాస్వామిక సంస్థలపై ప్రజలకు ఉన్న విశ్వాసం సన్నగిల్లుతున్న వేళ, ఎస్ఐఆర్ ప్రక్రియను ఈసీ నిర్వహిస్తున్న తీరు చాలా బాధ కలిగించేలా ఉంది. ఈ తరుణంలో

మిగతా 2లో

## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు - పదేళ్ల క్రితం నిర్వహించిన గ్రూప్-2 రద్దు



హైదరాబాద్ : 2015-16 గ్రూప్-2ను రద్దు చేస్తూ మంగళవారం హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నాటి ఎంపిక జాబితాను కొట్టివేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం, తుడిపివేతలున్న పార్ట్-బి పత్రాలను పునర్ మూల్యాంకనం చేయడం చెల్లదని పేర్కొంది. హైకోర్టు తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా వ్యవహరించే అధికారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు లేదని తేల్చి చెప్పింది. జవాబు పత్రాల్లో ట్యాంపరింగ్ జరిగిందని స్పష్టంగా కనిపిస్తున్నప్పుడు వాటిని

మిగతా 2లో



2లో

## అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోకండి

- మావోయిస్టులకు బండి సంజయ్
- ఏ పార్టీ అధికారంలో ఉన్నా అర్బన్ నక్సలైట్లు పైరవీలు చేసుకుంటారని ఆరోపణ
- అర్బన్ నక్సలైట్ల మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిరుగుతున్నారని విమర్శ

## ఢిల్లీ పేలుళ్ల కేసు.. హమాస్ తరహాలో డ్రోన్లతో రాకెట్ దాడులకు భారీ ప్లాన్!

- ఢిల్లీ పేలుడు కేసు దర్యాప్తులో కీలక పురోగతి
- కారు బాంబుకు ముందే డ్రోన్లతో రాకెట్ దాడులకు ఉగ్రవాదుల ప్లాన్
- ఇద్దరు సహచరులను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ
- విఫలమవ్వడంతోనే కారు బాంబు దాడికి పాల్పడినట్లు నిర్ధారణ
- డాక్టర్లతో నడుస్తున్న 'వైట్ కాలర్ టెర్రర్ నెట్‌వర్క్'పై దర్యాప్తు ముమ్మరం



2



## ఎర్రకోట బాంబు పేలుడు సహకుట్రదారు జసీర్‌కు 10 రోజుల 'ఎన్ఐఏ' కస్టడీ

- ఎన్ఐఏ అభ్యర్థన మేరకు కస్టడీకి అనుమతిచ్చిన పటియాలా హౌస్ కోర్టు
- పేలుడుకు ముందు నబీకి జసీర్ సాంకేతిక సాయం అందించినట్టు గుర్తింపు

ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడులో సహకుట్రదారు జసీర్ బిలాల్‌ను దిల్లీలోని పటియాలా హౌస్ కోర్టు 10 రోజుల %చీఎూ% కస్టడీకి అనుమతించింది. %చీఎూ% అభ్యర్థన మేరకు న్యాయమూర్తి జస్టిస్ అంజూ బజాజ్ చంద్నా కస్టడీకి అనుమతి ఇచ్చారు. జసీర్ బిలాల్‌ను కోర్టుకు తీసుకెళ్లిన సమయంలో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలను మోహరించారు. అనంతనాగ్ జిల్లా కాజీగుండ్ నివాసి అయిన జసీర్‌ను సోమవారం శ్రీనగర్‌లో అరెస్టు చేశారు. కారు బాంబు ఘటనకు ముందు జసీర్ సాంకేతిక సహాయం అందించినట్టు తెలిపింది. డ్రోన్లలో మార్పులు చేయడంతో పాటు, రాకెట్లను తయారీ చేసేందుకు ప్రయత్నించాడని పేర్కొంది. ఉగ్ర కుట్ర కేసులో అరెస్టైన నిందితుల సమాచారం ఆధారంగా శ్రీనగర్ పోలీసులు ఇప్పటికే జాసిర్‌ను అదుపులోకి తీసుకున్నారు. తాను గతేడాది అక్టోబర్‌లో కుల్గాంలో ఉగ్ర నెట్‌వర్క్ సభ్యులను కలిశానని, అక్కడి నుంచి తనను అల్ ఫలా విశ్వవిద్యాలయంలోని అద్దె వసతి గృహానికి తీసుకెళ్లారని జాసిర్ తెలిపాడు. "నన్ను 'జైషే మహమ్మద్' ఉగ్రసంస్థకు సహాయకుడిగా (ఓవర్ గ్రౌండ్ వర్కర్)గా ఉంచాలని టెర్రర్ మాడ్యూల్‌లోని ఇతర సభ్యులు

మిగతా 2లో

# మావోయిస్టు కీలక నేత హిడ్మా మృతి...

ఈ ఎన్‌కౌంటర్‌కు కేవలం 8 రోజుల ముందు, అంటే నవంబర్ 10న, ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ మావోయిస్టుల కంచుకోట అయిన సుక్మా జిల్లాలోని పూవర్తి గ్రామానికి భారీ బందోబస్తు నడుమ వెళ్లారు. అక్కడ హిడ్మా తల్లిని కలిసి, ఆమెతో కలిసి భోజనం చేశారు. తన కుమారుడిని లొంగిపోయేలా ఒప్పించాలని ఆయన ఆమెను అభ్యర్థించారు. ఇందుకు హిడ్మా తల్లి కూడా సానుకూలంగా స్పందించి, తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు నిఘా వర్గాలు హిడ్మా కదలికలపై కన్నేసి ఉంచాయి. ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాల నుంచి తీవ్ర ఒత్తిడి పెరగడంతో, హిడ్మాతో సహా పలువురు అగ్రనేతలు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించి ఇక్కడ ఉద్యమాన్ని పునరుద్ధరించాలని చూస్తున్నట్లు తమకు పక్కా సమాచారం అందిందని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. గత రెండు రోజులుగా అందిన నిర్దిష్ట సమాచారం ఆధారంగా ఆపరేషన్ నిర్వహించామని, ఈ క్రమంలోనే ఎదురు కాల్పులు జరిగాయని ఆయన వివరించారు. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి మరికొందరు మావోయిస్టులు తప్పించుకున్నారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, నిబంధనల ప్రకారం పోస్టుమార్టం నిర్వహిస్తామని వెల్లడించారు.

మావోయిస్టు ఉద్యమానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. కేంద్ర కమిటీ సభ్యుడు, మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు కమాండర్ మద్వి హిడ్మా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర కాల్పుల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. విశేషమేమిటంటే, నవంబర్ 30లోపు హిడ్మాను పట్టుకోవాలని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా విధించిన గడువుకు 12 రోజుల ముందే భద్రతా బలగాలు ఈ లక్ష్యాన్ని ఛేదించాయి. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో ఆంధ్రప్రదేశ్-ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దుల్లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో హిడ్మా తీవ్ర గాయాలతో మరణించాడు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కీలకమైన మావోయిస్టు డాక్యుమెంట్లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

ఈ పరిణామంపై ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా స్పందించారు. "ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై అందిన పక్కా సమాచారంతోనే ఈ ఆపరేషన్ చేపట్టాం. నక్సలిజం నిర్మూలనలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది" అని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రణాళికలో భాగంగానే హిడ్మా లాంటి అగ్రనేతలే లక్ష్యంగా బలగాలు ముందుకు సాగుతున్నాయి. హిడ్మా మృతితో మావోయిస్టు అండర్‌గ్రౌండ్ నెట్‌వర్క్‌కు కోలుకోలేని దెబ్బ తగిలినట్లయిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ విజయంతో బలగాలు ఆ ప్రాంతంలో కూంబింగ్‌ను మరింత ముమ్మరం చేశాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా మృతి చెందారు. చాలాకాలంగా భద్రతా బలగాలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా ఉన్న హిడ్మాను పట్టుకోవడంపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల అధికారులకు స్పష్టమైన డెడ్‌లైన్ విధించినట్లు సమాచారం. నవంబర్ 30లోగా హిడ్మాను పట్టుకోవడం లేదా ఎన్‌కౌంటర్ చేయాలని కేంద్ర బలగాలకు అమిత్ షా ఆదేశించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో హిడ్మా లక్ష్యంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన బలగాలు అమిత్ డెడ్‌లైన్ ఇచ్చిన 12రోజుల ముందే హిడ్మా ఎన్‌కౌంటర్ చేశాయి.

ఓ భద్రతా సమీక్షా వేశంలో 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలని అమిత్ షా గడువు విధించారని సంబంధిత వర్గాలు తెలిపాయి. నవంబర్ 30లోగా హిడ్మా పనిపట్టాలని భద్రతా బలగాలకు ఆదేశాలు ఇచ్చారని వెల్లడించాయి. అయితే ఆ డెడ్‌లైన్ కన్నా ముందుగానే భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన కాల్పుల్లో హిడ్మా హతమయ్యాడని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం నక్సల్స్‌పై జరుగుతోన్న ఆపరేషన్లను చూస్తుంటే వచ్చే ఏడాది మార్చి కంటే ముందుగానే దేశంలో నక్సలిజం అంతమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నాయి. అలాగే భద్రతా దళాలు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాను మట్టుబెట్టిన తర్వాత కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మంగళవారం ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలుస్తోంది.

మావోయిస్టులకు వేరే మార్గం లేదు: బస్తర్ ఐజీ

హిడ్మా ఎన్ కౌంటర్ పై బస్తర్ ఐజీ పీ సుందర్ రాజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సొరంగంలో దాక్కున్నా, ఆకాశంలో దాక్కున్నా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవడం తప్ప మావోయిస్టులకు వేరే మార్గం లేదన్నారు. ఈ ఎన్ కౌంటర్ దండకారణ్య ప్రాంతం లేదా బస్తర్ కు మాత్రమే కాకుండా యావత్ దేశానికి, భద్రతా దళాలకు నిర్ణయాత్మక ప్రయోజనమని అన్నారు.

"మంగళవారం ఆంధ్రప్రదేశ్ లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్ కౌంటర్ లో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. వారిలో ఒకరు మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడు, గతంలో పీఎల్ జీఏ బెటాలియన్ కు కమాండర్ గా పనిచేసిన మద్వి హిడ్మా. ఆరు మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అలాగే ఘటనాస్థలిలో పెద్ద మొత్తంలో ఏకే 47 గన్లు, పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాం. మావోయిస్టులకు వేరే మార్గం లేదు. లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం తప్ప. లేదంటే తీవ్ర పర్యవసానాలను మావోయిస్టులు చవిచూడాల్సి వస్తుంది." అని సుందర్ రాజ్ వ్యాఖ్యానించారు.

చిన్నవయసులో మావోయిస్టుగా మారిన హిడ్మా 1981లో ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూవర్తి గ్రామంలో హిడ్మా జన్మించాడు. 17 ఏళ్ల వయసులోనే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడయ్యాడై పార్టీలో చేరాడు. మురియా తెగకు చెందిన హిడ్మాకు ఆంగ్లం, హిందీ, గోండు, తెలుగు, కోయ, బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం ఉంది. దండకారణ్యంలో పార్టీ శ్రేణుల్ని ముందుండి నడిపించడంలో ఆరితేరాడు. భారీ దాడులకు వ్యూహకర్తగా గుర్తింపు పొందాడు. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా మారాడు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యాడు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరు సంపాదించుకున్నాడు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశాడు.

మోస్ట్ వాంటెడ్‌గా మారిన హిడ్మా

అడవుల్లోని కేంద్ర బలగాల క్యాంపులపై మెరుపు దాడులు నిర్వహించడంలో నిష్ణాతుడిగా పేరు పొందాడు హిడ్మా. ఈ క్రమంలోనే మిలిటరీ దాడులకు మారుపేరైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్ జీఏ)లో నంబరు 1 బెటాలియన్‌కు సారథ్యం వహిస్తున్నాడు. ప్రతి భారీ దాడిలో స్వయంగా హిడ్మానే పాల్గొంటాడు. ఈ క్రమంలో కేంద్ర బలగాలకు మోస్ట్ వాంటెడ్‌గా మారిపోయాడు. గత రెండు దశాబ్దాల్లో ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో హిడ్మా ప్రమేయంతోనే చాలా దాడులు జరిగాయి. అనేక ఆపరేషన్లలో హిడ్మా స్వయంగా పాల్గొని 200 మందికి పైగా పోలీసు సిబ్బంది మృతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమయ్యాడని తెలుస్తోంది.

హిడ్మా జరిపిన భారీ దాడులు

2010లో ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో హిడ్మా జరిపిన దాడిలో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు వీర మరణం పొందారు. 2013లో జైరామ్ ఘాటీలో జరిపిన మెరుపుదాడిలో 27 మంది ప్రాణాలు విడిచారు. అందులో పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా ఉన్నారు. 2021లో సుక్మా-బీజాపుర్‌లో జరిగిన మెరుపుదాడిలో 22 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. ఇలా వందలాది ప్రాణాలు తీయడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా హిడ్మా పాత్ర ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య మంగళవారం ఉదయం కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో హిడ్మా భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్ ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు - పదేళ్ల క్రితం నిర్వహించిన గ్రూప్-2 రద్దు

పక్కన పెట్టకపోవడం కమిషన్ వైఫల్యమేనని తేల్చి చెప్పింది.

2019 అక్టోబరు 24న ఇచ్చిన ఫలితాలు ఏకపక్షమని, చట్టవిరుద్ధమని వాటిని రద్దు చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులు, హైకోర్టు తీర్పునకు అనుగుణంగా తిరిగి మూల్యాంకనం నిర్వహించి అర్హుల జాబితాను విడుదల చేసి నియామకాలు చేపట్టాలని ఈ ప్రక్రియను 8వారాల్లో పూర్తి చేయాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది. దిద్దుబాటు, వైట్‌నర్ వినియోగం, డబుల్ బబ్లింగ్ జరిపిన వాటిని మూల్యాంకనం చేయడం ద్వారా చేపట్టిన నియామకాలను రద్దు చేయాలంటూ పలువురు దాఖలు చేసిన 6 పిటిషన్లపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి ఈమేరకు తీర్పు వెలువరించారు. 2015లో గ్రూప్-2 నోటిఫికేషన్ : గ్రూప్-2 కింద 13 కేటగిరీల్లో 1,032 పోస్టుల భర్తీకి 2015 నోటిఫికేషన్ జారీ కాగా 2016లో అనుబంధ నోటిఫికేషన్ జారీ అయింది. 2016 నవంబరు 11, 13 తేదీల్లో రాత పరీక్షలు జరిగాయి. ప్రశ్నపత్రం బుక్‌లెట్‌కు, ఓఎంఆర్ షీట్లకు పొంతన కుదరకపోవడంతో ఈ సమస్య పరిష్కారానికి 2016 డిసెంబరులో కమిషన్ సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ అధ్యయనం చేసి 2017 మార్చిలో నివేదిక సమర్పించింది.

ప్రశ్న పత్రంలోని బుక్‌లెట్ నంబరు, ఓఎంఆర్ నంబరు ఒకటే ఉండాలని అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు భావించడం వల్లే ఈ గందరగోళం తలెత్తిందని కమిటీ నివేదికలో పేర్కొంది. ఓఎంఆర్ షీట్ పార్ట్-ఏలోని అభ్యర్థి వ్యక్తిగత వివరాలకు సంబంధించి చిన్నచిన్న పొరపాట్లు ఉంటే మన్నించవచ్చని అయితే పార్ట్-బీలోని 150 ప్రశ్నల జవాబులకు ఏదైనా తుడిచివేత, వైట్‌నర్ వాడినట్లయితే వాటిని మూల్యాంకనం చేయరాదని కమిటీ సిఫార్సు చేసింది. పలువురు పిటిషన్ దాఖలు : ఈ వ్యవహారంపై కొందరు హైకోర్టును ఆశ్రయించగా సింగిల్ జడ్జి మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. దీనిపై హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా ఇరుపక్షాల వాదనలను విని సాంకేతిక కమిటీ సిఫార్సులను సమర్థిస్తూ వాటి ప్రకారం మూల్యాంకనం చేపట్టాలంటూ 2019 జూన్ 6న తీర్పు వెలువరించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పు అమలు ముసుగులో ఓఎంఆర్ షీట్లలో వైట్‌నర్, తుడిచివేతలకు పాల్పడిన అభ్యర్థుల పత్రాలను మూల్యాంకనం చేయడం ద్వారా ఆ తీర్పు స్ఫూర్తికి విరుద్ధంగా కమిషన్ వ్యవహరించిందని పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. జవాబు పత్రాల్లో ట్యాంపరింగ్ జరిగిందని స్పష్టంగా కనిపిస్తున్నప్పుడు వాటిని పక్కన పెట్టకపోవడం కమిషన్ వైఫల్యమేని హైకోర్టు వ్యాఖ్యానించింది. కేవలం ఓఎంఆర్ షీట్‌లోని పార్ట్-ఏ లోని తప్పులను సరిదిద్దడానికే సాంకేతిక కమిటీ, హైకోర్టు అనుమతించిందని పేర్కొంది. దీనికి విరుద్ధంగా పార్ట్-బీలో ప్రశ్నలను మూల్యాంకనం చేసే అధికారం కమిషన్‌కు లేదని ఇది పరీక్ష సమగ్రతను దెబ్బతీస్తుందని వ్యాఖ్యానించింది. అన్ని పేపర్లకు మూల్యాంకనాన్ని విస్తరించడం చట్టవిరుద్ధం, ఏకపక్షమని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇది కమిషన్ చట్టబద్ధ అధికారాల పరిధిని దాటి వ్యవహరించడమేనని తెలిపింది. భౌతిక, వీడియోగ్రఫీ ద్వారా పర్యవేక్షణ జరగాలి : అందువల్ల 2019 అక్టోబరు 24న విడుదల చేసిన ఎంపిక జాబితాను రద్దు చేస్తున్నామని తీర్పునిచ్చింది. హైకోర్టు, సాంకేతిక కమిటీ సిఫార్సుల మేరకు 8 వారాల్లో తిరిగి మూల్యాంకనం చేపట్టి నియామక ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించింది. అక్రమాల నివారణకు భవిష్యత్తులో ఓఎంఆర్ షీట్‌లో పేర్కొన్న సూచనలకు కట్టుబడి ఉండాలని భౌతిక, వీడియోగ్రఫీ ద్వారా పర్యవేక్షణ జరగాలని సూచించింది. భౌతికంగా రీవాల్యుయేషన్ చేపట్టాలన్న ఉత్తర్వులను హైకోర్టు డివిజన్ బెంచ్ రద్దు చేసిందని టీజీపీఎస్సీ తెలిపింది. యాంత్రిక వ్యవస్థ ద్వారా జరిగిన మూల్యాంకనంలో పక్షపాతానికి, దురుద్దేశాలకు అవకాశం లేదని పేర్కొంది.

## బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని ఈసీ నిరూపించుకోవాల్సిందే

బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని వెంటనే నిరూపించుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. ఏ అధికార పార్టీకీ తలొగ్గకుండా, కేవలం భారత ప్రజలకు విధేయతగా ఉంటామని చేసిన రాజ్యాంగ ప్రమాణాన్ని ఈసీ గుర్తుంచుకోవాలి. ఓట్లచోరీకి పాల్పడేందుకు ఒక అస్త్రంగా ఎస్ఐఆర్ ప్రక్రియను బీజేపీ వాడుకుంటోందని మేం బలంగా నమ్ముతున్నాం. ఒకవేళ ఇలాంటి మార్గాన్ని ఈసీ ఎంచుకొని ఉంటే, ఈ వైఫల్యం పాలనాపరమైన అంశానికి పరిమితం కాదు. ఓ తప్పుకు ఈసీ మౌనంగా సహకరిస్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది' అని ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాలు/యూటీలలో మా కార్యకర్తలు, బూత్ లెవల్ అధికారులు, జిల్లా/నగర/బ్లాక్ స్థాయి అధ్యక్షులు చాలా అప్రమత్తంగా ఉన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఏ ఒక్క తప్పుడు ప్రయత్నం జరిగినా, మేం తప్పకుండా వెలుగులోకి తెస్తాం. బోగస్ ఓట్ల చేరికను అడ్డుకుంటాం. వాస్తవిక ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగిపోకుండా చూస్తాం. ప్రజాస్వామిక సంస్థలను దుర్వినియోగం చేసి ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించే యత్నాలను కాంగ్రెస్ అడ్డుకొని తీరుతుంది' అని ఖర్గే స్పష్టం చేశారు.

ఇటీవలే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష మహాగఠ్‌బంధన్ కూటమికి ఘోర పరాజయం ఎదురైంది. రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాల్లో 202 స్థానాలు ఎన్డీఏ కూటమి ఖాతాలోకి వెళ్లాయి. మహాగఠ్‌బంధన్ కూటమికి 35 సీట్లే వచ్చాయి. ఈ కూటమిలోని ఆర్‌జేడీకి 25 స్థానాలు, కాంగ్రెస్‌కు 6 స్థానాలు దక్కాయి. నవంబరు 14న ఈ ఫలితాలు వెలువడిన వెంటనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బిహార్ ఎన్నికల ఫలితం తనను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. దీనిపై ఇండియా కూటమి లోతుగా సమీక్షిస్తుందని ఆయన వెల్లడించారు. పెద్దఎత్తున ఓట్లచోరీ జరగబట్టే బిహార్‌లో ఇలాంటి ఫలితం వచ్చిందని, దీనికి మాస్టర్ మైండ్‌లుగా ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి, ఈసీ ఉన్నారంటూ కాంగ్రెస్ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది.

ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాలు/యూటీల జాబితాలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బంగాల్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్ ఉన్నాయి. వీటిలో నవంబరు 4న మొదలైన రెండో విడత ఎస్ఐఆర్ ప్రక్రియ, డిసెంబరు 4 వరకు కొనసాగనుంది. ఈ రాష్ట్రాల్లోని 51 కోట్ల మంది ఓటర్లకుగానూ 50.99 కోట్ల మందికి ఎన్యుమరేషన్ ఫామ్‌లను పంపిణీ చేశామని సోమవారమే ఈసీ వెల్లడించింది. ఈ ప్రక్రియ జరుగుతున్న తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో 2026 సంవత్సరంలోనే అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. అసోంలోనూ వచ్చే ఏడాదే ఎలక్షన్స్ జరగబోతున్నాయి. అందుకే ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా ఫోకస్ చేస్తోంది. ఎస్ఐఆర్ ప్రక్రియను ఎక్కడికక్కడ పర్యవేక్షించేలా పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేస్తోంది.

## అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోకండి: మావోయిస్టులకు బండి సంజయ్

మావోయిస్టులు అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోవద్దని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అర్బన్ నక్సలైట్లు పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల పర్యటనకు వచ్చిన ఆయన వేములవాడ ఏరియా ఆసుపత్రికి రూ. 1.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మావోయిస్టులు అర్బన్ నక్సలైట్ల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. వారి మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేక తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల చావుకు అర్బన్ నక్సలైట్లు కారణమని అన్నారు. అర్బన్ నక్సలైట్లు దేశద్రోహులని ఆయన మండిపడ్డారు. నక్సలైట్లు ఇప్పటికైనా తుపాకీని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడానికి మరో నాలుగు నెలల గడువు మాత్రమే ఉందని అన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని ఆయన పేర్కొన్నారు.

## దేశానికి పెద్దన్నగా నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి: రేవంత్ రెడ్డి

ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకమవుతుందని అన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడ మరో కొత్త నగరాన్ని నిర్మించాలని చూస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, మిగతా సమయాల్లో పరస్పరం సహకారంతో అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్రం కృషి చేస్తోందని, ఈ క్రమంలో కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందని అన్నారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. కేంద్రం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని నిర్దేశించుకుందని, అందులో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలని భావిస్తున్నట్లు చెప్పారు. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్ఆర్ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్రం సహకారం ఉండాలని కోరారు. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించినట్లే తాము తెలంగాణ మోడల్ తీసుకువచ్చామని, కాబట్టి తన రాష్ట్రానికి ఇచ్చిన సహకారం తమకూ ఇవ్వాలని అన్నారు. మోదీ సబర్మతి ప్రక్షాళన చేసినట్లుగా తాము మూసీని చేస్తున్నామని అన్నారు.

## ఎర్రకోట బాంబు పేలుడు సహకుట్రదారు జసీర్‌కు 10 రోజుల 'ఎన్ఐఏ' కస్టడీ

ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడులో సహకుట్రదారు జసీర్ బిలాల్‌ను దిల్లీలోని పటియాలా హౌస్ కోర్టు 10 రోజుల %చీ×ూ% కస్టడీకి అనుమతించింది. %చీ×ూ% అభ్యర్థన మేరకు న్యాయమూర్తి జస్టిస్ అంజూ బజాజ్ చంద్నా కస్టడీకి అనుమతి ఇచ్చారు. జసీర్ బిలాల్‌ను కోర్టుకు తీసుకెళ్లిన సమయంలో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలను మోహరించారు. అనంతనాగ్ జిల్లా కాజీగుండ్ నివాసి అయిన జసీర్‌ను సోమవారం శ్రీనగర్‌లో అరెస్టు చేశారు. కారు బాంబు ఘటనకు ముందు జసీర్ సాంకేతిక సహాయం అందించినట్టు తెలిపింది. డ్రోన్లలో మార్పులు చేయడంతో పాటు, రాకెట్లను తయారీ చేసేందుకు ప్రయత్నించాడని పేర్కొంది. ఉగ్ర కుట్ర కేసులో అరెస్టైన నిందితుల సమాచారం ఆధారంగా శ్రీనగర్ పోలీసులు ఇప్పటికే జాసిర్‌ను అదుపులోకి తీసుకున్నారు. తాను గతేడాది అక్టోబర్‌లో కుల్గాంలో ఉగ్ర నెట్‌వర్క్ సభ్యులను కలిశానని, అక్కడి నుంచి తనను అల్ ఫలా విశ్వవిద్యాలయంలోని అద్దె వసతి గృహానికి తీసుకెళ్లారని జాసిర్ తెలిపాడు. "నన్ను 'జైషే మహమ్మద్' ఉగ్రసంస్థకు సహాయకుడిగా (ఓవర్ గ్రౌండ్ వర్కర్)గా ఉంచాలని టెర్రర్ మాడ్యూల్‌లోని ఇతర సభ్యులు కోరుకున్నారు. కానీ, ఉమర్ మాత్రం నన్ను ఆత్మాహుతి బాంబర్‌గా మారేలా ఒప్పించేందుకు చాలా నెలలు ప్రయత్నించాడు" అని జాసిర్ వివరించాడు. అయితే వివిధ కారణాలతో జాసిర్ వెనక్కి తగ్గడంతో ఆ ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు.

మరో కీలక నిందితుడు అమీర్ రషీద్ అలీకి 10 రోజుల కస్టడీ

అంతకుముందు సోమవారం ఈ కేసులో మరో కీలక నిందితుడు అమీర్ రషీద్ అలీని కూడా 10 రోజుల %చీ×ూ% కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. ప్రధాన నిందితుడు నబీకి ఆశ్రయం కల్పించడంతో పాటు, లాజిస్టిక్ సపోర్ట్ అందించినట్టు కోర్టుకు %చీ×ూ% తెలిపింది. డాక్టర్ ఉమర్ నబీతో చిట్టచివరిగా మాట్లాడిన వ్యక్తిగా భావిస్తున్న అమీర్ రషీద్‌ను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య దిల్లీ ప్రధాన జిల్లా-సెషన్స్ న్యాయస్థానంలో సోమవారం హాజరుపరిచారు. నిందితుడిని పదిరోజుల విచారణ నిమిత్తం అప్పగించాలని %చీ×ూ% కోరగా న్యాయమూర్తి అంగీకరించారు. ఆత్మాహుతి బాంబర్‌గా మారిన నబీతో కలిసి అతడు కుట్ర చేసినట్లు ఆరోపిస్తూ ఎన్ఐఏ అధికారులు ఆదివారం అరెస్టు చేశారు. అలీని కశ్మీర్‌కు తీసుకువెళ్లి లోతుగా ప్రశ్నిస్తామని అధికారులు తెలిపారు. నవంబర్ 10న ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు.

జసిర్ తండ్రి నిప్పంటించుకుని ఆత్మహత్య!

మరోవైపు ఎర్రకోట పేలుడు కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు జసిర్‌తోపాటు అతడి తండ్రి, డ్రైఫ్రూట్స్ విక్రేత బిలాల్ అహ్మద్ వనీని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఆయనను విచారించిన అనంతరం వదిలిపెట్టారు. అయితే, ఆదివారం ఆయన తనకు తాను నిప్పంటించుకోవడంతో తీవ్ర గాయాలు కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

## ఢిల్లీ పేలుళ్ల కేసు.. హమాస్ తరహాలో డ్రోన్లతో రాకెట్ దాడులకు భారీ ప్లాన్!

ఢిల్లీలో జరిగిన కారు బాంబు పేలుడు కేసు దర్యాప్తులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సంచలన విషయాలు వెలుగులోకి తెచ్చింది. గత 48 గంటల్లో ఇద్దరు కీలక నిందితులను అరెస్ట్ చేయడంతో ఈ కేసుకు సంబంధించి ఓ భారీ ఉగ్ర కుట్ర బట్టబయలైంది. ఉగ్రవాదులు తొలుత కారు బాంబుతో కాకుండా, డ్రోన్ల సాయంతో రాకెట్ బాంబు దాడులు చేయాలని ప్లాన్ చేసినట్లు ఎన్ఐఏ వర్గాలు వెల్లడించాయి. హమాస్, ఐసిస్ వంటి ఉగ్రవాద సంస్థల తరహాలో డ్రోన్ టెక్నాలజీని మార్పులు చేసి, వాటి ద్వారా రాకెట్ బాంబులను ప్రయోగించి భారీ విధ్వంసం సృష్టించాలని నిందితులు ప్లాన్ చేశారు. ఈ కుట్ర అమలు కోసం పలువురు టెక్నికల్ నిపుణులను కూడా సంప్రదించినట్లు దర్యాప్తులో తేలింది. అయితే ఈ రాకెట్, డ్రోన్ దాడుల ప్రణాళిక విఫలమవడంతో, వారు కారు బాంబు దాడికి పాల్పడినట్లు అధికారులు నిర్ధారించారు.

ఈ కేసులో ప్రధాన నిందితుడైన డాక్టర్ ఉమర్ ఉన్ నబీకి సహకరించిన ఇద్దరిని ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. వీరిలో ఒకడైన జమ్మూకశ్మీర్‌కు చెందిన జసీర్ బిలాల్ వనీ అలియాస్ డానిస్‌ను ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. ఇతడు డ్రోన్ల మార్పు, రాకెట్ బాంబుల తయారీకి టెక్నికల్ సపోర్ట్ అందించినట్లు ఎన్ఐఏ పేర్కొంది. పొలిటికల్ సైన్స్ గ్రాడ్యుయేట్ అయిన వనీని.. ఉమర్ తీవ్రంగా ప్రభావితం చేసి ఆత్మాహుతి దాడికి సిద్ధం చేసినట్లు తెలిసింది. కారు బాంబు కోసం వాహనాన్ని సమకూర్చిన అమీర్ అనే మరో వ్యక్తిని కూడా అధికారులు అరెస్ట్ చేశారు. ఎర్రకోట సమీపంలో జరిగిన ఈ కారు బాంబు పేలుడులో 14 మంది మరణించగా, పలువురు గాయపడిన విషయం తెలిసిందే. ఆత్మాహుతి దాడికి పాల్పడింది అల్ ఫలా యూనివర్సిటీకి



చెందిన డాక్టర్ ఉమర్ ఉన్ నబీగా గుర్తించారు. ఈ 'వైట్ కాలర్ టెర్రర్ నెట్‌వర్క్'లో భాగమైన మరికొందరు డాక్టర్లను, నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేయగా.. కశ్మీర్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో సోదాలు కొనసాగుతున్నాయి.

## ప్రధాని మోదీపై శశిథరూర్ మరోసారి ప్రశంసలు- ఏ పార్టీలో ఉన్నావంటూ కాంగ్రెస్ నేతల ఫైర్

### ప్రధాని మోదీని మరోసారి ప్రశంసించిన కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్- కాంగ్రెస్ నేతల ఫైర్

ప్రధాని మోదీ ప్రభుత్వానికి అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తాజాగా మరోసారి ప్రధానిని ప్రశంసించారు. సోమవారం దిల్లీలో ప్రధాని మోదీ హాజరైన ఓ ప్రైవేటు కార్యక్రమంలో శశిథరూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు విషయాలపై ప్రధాని మోదీ ప్రసంగించగా అందులోని కొన్నింటిని ఎక్స్ వేదికగా శశిథరూర్ ప్రస్తావించారు. ఎప్పుడూ ఎలక్షన్ మోడ్‌లో ఉంటానని అందరూ అంటారని తన ప్రసంగంలో ప్రధాని మోదీ వెల్లడించిన అంశాన్ని థరూర్ గుర్తు చేశారు.

ప్రజల సమస్యలపై ఎప్పుడూ ఎమోషనల్ మోడ్‌లో ఉంటానన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. విద్యపై వలసవాదం ప్రభావం గురించి ప్రధాని మోదీ చెప్పిన మాటలను ఈ సందర్భంగా శశిథరూర్ ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్న ఆయన ప్రధాని మోదీకి సంబంధించిన ఫొటోలను సైతం షేర్ చేశారు. థరూర్ చేసిన పోస్టుపై కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించారు. అసలు థరూర్ ఏ పార్టీలో కొనసాగుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. థరూర్ ప్రధానిని ప్రశంసించడం ఇది మొదటిసారి కాదు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత జరిగిన దౌత్యపరమైన కృషి జాతీయ సంకల్పం, ప్రభావవంతమైన వ్యక్తీకరణకు ప్రధానిని

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు





**తొలి అక్షరం దంతాలపల్లి నవంబర్ 18:** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులు ప్రజలచే మాదక్క ద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా ఎస్సై పిల్లల రాజు మాట్లాడుతూ మాదకద్రవ్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాదకద్రవ్యాలను సరపర చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్తు పిల్లలపైనే ఆధారపడి ఉందని అన్నారు నేటి సమాజంలో యువత పెడ మార్గంలో ప్రయాణించకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ యాకన్న ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది ఎంపీడీవో ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరావుపేటలో ఆధ్యాత్మిక సందడి - భక్తులతో కళకళలాడిన శివ క్షేత్రం



**తొలిఅక్షరం (నవంబర్19)గణపురం:** మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా ధర్మరావుపేటలోని శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో మహాదేవుడికి అన్నపూజోత్సవం,సామూహిక చాలీసా పారాయణం,ప్రత్యేక శివార్చన కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే ఉత్తరముఖ ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీకమాస చివరి మంగళవారాన్ని పురస్కరించుకొని చందనాభిషేకం,నూతన వస్త్రాలంకరణ,జిల్లేడుదండలు,
తమలపాకు తోరణాలతో స్వామివారిని సాంప్రదాయబద్ధంగా అలంకరించారు.శ్రీఉమామహేశ్వర సేవాసమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ మాట్లాడుతూ–"గ్రామంలోని భక్తులందరి సహకారంతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు శోభాయమానంగా జరిగాయనీ దేవాలయాల్లో దైవభక్తి ధారాళంగా ప్రస్ఫుటమైంది" అని తెలిపారు.శివాలయ అర్చకులు లంక అకిషన్ శర్మ బిళ్వార్చన, పంచామృతాభిషేకాలు చేసి,స్వామివారికి అన్నప్రసాదంతో అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు.ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు,ఆలయ అర్చకులు,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు,మహిళా భక్తులు వాల నర్సింగరావు,బేతి రవీందర్ రెడ్డి,పోతుల విజేందర్ కుటుంబ సభ్యులు,బిల్ల రఘునాథరెడ్డి,దూలం శంకర్,పనికల శివకృష్ణ, సింగం రాజు, గడ్డం చందర్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుతురు రిపోర్టర్ రమేష్ గౌడ్ ను పరామర్శించిన పోషబోయిన మల్లేశంటిఆర్ఎస్ మండలాధ్యక్షుడు



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 18:**రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వీరమల్ల రమేష్ గౌడ్ వెలుతురు రిపోర్టర్ రామన్నపేట తండ్రి వీరమల్ల. రామలింగయ్య గౌడ్అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోషబోయిన. మల్లేశం రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిమృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించితన ప్రగాఢ సానుభూతి తెలిపినారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు వీరమల్ల. నాగరాజు గౌడ్గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మోటే. నరేష్ రవీందర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,నవంబరు 18:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో కొలువై ఉన్న చల్లని తల్లి భక్తుల కొంగు బంగారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు . ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ భువనగిరి పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానాన్ని ఇంకా ఎక్కువ స్థాయిలో భక్తులకు అన్ని సౌకర్యాలు ఉండేలా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ , ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు,తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య

**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 18**ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య అన్నారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని మాటేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో30 మంది 10వ తరగతి విద్యార్థులకు రూ.54 వేల రూపాయలతో 100 రోజులు (3 నెలలు) కు సరిపడ్డ అల్పాఆహా వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామ నర్సయ్య మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల మూడు నెలల ముందుగా స్టడీ అవర్ ప్రారంభమవుతున్న కారణంగా ఉదయం 8 గంటలకు విద్యార్థులు స్కూలుకు రావడంతో ఇంటిదగ్గర తల్లి తండ్రులు అల్పాహారం అందించలేక పోతున్న కారణంగా ఉదయం అల్పాహారం అందించాలని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక నెల రోజుల సరుకులు పాఠశాల యాజమాన్యానికి అందించినట్లు తెలిపారు. పిల్లలు మంచిగా చదువుకొని క్రమశిక్షణతో ముందుకు వచ్చి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పౌష్టికాహారం తీసుకుని మంచి ఆరోగ్యంతో ఉండాలని, ప్రతిరోజు ధ్యానం, యోగ చేయాలని సెల్ ఫోన్ వాడకం తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ రామ నర్సయ్య ను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రవీందర్ రెడ్డి,క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్,క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, పాఠశాల హెచ్ఎం కె.ప్రభాకర్, ఉపాధ్యాయులు డి.శ్రీధర్ రెడ్డి, ఎల్ల గౌడ్, ప్రేమలత, రాజు, రవి, గ్రామస్తులు నరసింహ రెడ్డి, జనార్ధన్, పినాకపాణి తదితరులు పాల్గొన్నారు.







# పార్లమెంట్ భవనంకు అంబేద్కర్ పేరు పెట్టాలి

## పార్లమెంట్ భవనంకు అంబేద్కర్ పేరు పెట్టాలి -జేఎంఎం నేతలు ఆశోద భాస్కర్ చిట్టిమల్ల సమ్మయ్య

**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 18**పార్లమెంట్ భవనంకు అంబేద్కర్ పేరు పెట్టాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యుడు జిల్లా ఇంచార్జ్ చిట్టిమల్ల సమ్మయ్యలు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోమాల మహానాడు డివిజన్ అధ్యక్షులు గోడిశాల నవీన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ తో కలిసి వారు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతోన్మాద సంస్థల మనువాద,ఎజెండాకు పాలకులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవాలని లక్ష్యంతో భారత రాజ్యాంగంపై వివిధ రూపాల్లో దాడి చేస్తున్నారని, రాజ్యాంగాన్ని సనాతనం పేరుతో మార్చాలని కుట్రలకు పాల్పడుతున్నారని,దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై సనాతనం పేరుతో షూ విసిరేయాలని ప్రయత్నించాడని,ఈ ఘటన మరువక ముందే హర్యానా ఐపీఎస్ ఆఫీసర్ పురన్ ను కులం



పేరుతో వేధించి తన మరణానికి కారణమైనారని అలాంటి వారిని శిక్షించాలని అన్నారు.జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ మాట్లాడుతూ శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో నెంబర్ 99, 20 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పురస్ సమీక్షించాలని,ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలన్నారు.ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలని,దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జి ఎనమాల రాకేష్, తొర్రూరు,నెల్లికుదురు మండల అధ్యక్షులు అనపర్తి నాగేష్, కారం ప్రశాంత్, నాయకులు సంద అనిల్, యనమల అంజయ్య, గంపల ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, నూనె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే

## తొర్రూర్ ఎక్సైజ్ శాఖ ఎస్సై ఎన్.శంకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ

**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 18** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తొర్రూరు ఎక్సైజ్ శాఖ ఎస్సై ఎన్.శంకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణలు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు.మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్లకార్డులు ప్రదర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మాదవ ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు.యువత, విద్యార్థులు మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. వీటి వినియోగం వల్ల ఉజ్వల భవిష్య త్ చిన్నాభిన్నం కావడంతో పాటు



సమాజంలో అభాసుపాలు అవుతారన్నారు. అలాగే మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని సూచించారు.మత్తుపదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100,1908 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, ఎక్సైజ్ శాఖ పోలీసులు శ్రీనివాస్ కుమార్, జి.శ్రీనివాస్, శశివర్ధన్, మదర్ ఖాన్,అధ్యాపకులు సువర్ణ,అన్నపూర్ణ, ఉప్పలయ్య, నరసయ్య,శివరామకృష్ణ,అనిత,రాజేష్,నాగరాజు,కమల్ దీప్, రామబ్రహ్మాచారి,అలీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సేవా తరుణి ఆధ్వర్యంలో టీబీ రోగులకు పోషణ్ కిట్ల పంపిణీ

**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 18** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవాతరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ రోగులకు రూ.7800 విలువగల ప్రోటీన్ ఫుడ్ కిట్లను అందజేశారు. అనంతరం రోజా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రోగులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ నందనాదేవి మాట్లాడుతూ ప్రతిరోజు సమయానికి ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, రోజుకు ఒక గుడ్డు గ్లాస్ పాలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ జిఎల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరి శారద,రీజియన్ చైర్ పర్సన్ లయన్ దామెర సరేష్,జోన్ చైర్ పర్సన్ లయన్ వజినపల్లి దీప, డిస్టిక్ క్యాబినెట్ మెంబర్స్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి,లయన్ వజినపల్లి శైలజ,ట్రెజరర్ లయన్ వేముల మంజుల,లయన్ ఉమా రెడ్డి, లయన్ డాక్టర్ మిరాజ్, డాక్టర్ మానస, డాక్టర్ కుసుమ, సిహెచ్ఓ విద్యాసాగర్,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ

**-పంపిణీ చేసేంతవరకు పేదలకు అండగా జాతీయ మాల మహానాడు.**

**-జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి అసోద భాస్కర్**

**-5వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు.**







**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 18** తొర్రూర్ లో నిర్మాణం పూర్తయిన 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేసే వరకు పేదల పోరాటానికి అండగా జాతీయ మాల మహానాడు ఉంటుందని మాల మహానాడు జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్ అన్నారు.. మంగళవారం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలు 5వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం 5వ రోజు దీక్షలకు సంఘీభావంగా మాల మహానాడు జాతీయ రాష్ట్ర జిల్లా నాయకత్వం హాజరయ్యి సంఘీభావం తెలిపారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాతీయ మాల మహానాడు కార్యదర్శి అశోద భాస్కర్, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు చిట్టి మల్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ లు మాట్లాడుతూ తొర్రూర్ పట్టణ కేంద్రంలో 7 నెలలుగాల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక దశలవారీగా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమాలను అధికారులు గానీ కాంగ్రెస్ పార్టీ గాని పట్టించు కోకపోవడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కోసం నిర్మించినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గత నాలుగు సంవత్సరాలుగా పంచకుండా జాప్యం చేయడమేంటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అన్ని గ్రామాలలో పిల్ల పంపిణీ అయిపోయిందని పట్టణ ప్రాంతంలో మాత్రం ఆపడం చాలా దుర్మార్గమని వారు ఈ సందర్భంగా అన్నారు. తొర్రూరు లో ఉన్న 250 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదలకు ప్రభుత్వం ఎమ్మెల్యే స్పందించి వెంటనే పంపిణీ చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి అయినా మాల మహానాడు సంఘం సపోర్టు పూర్తిస్థాయిలో ఉంటుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా జరిగే ప్రతి కార్యక్రమానికి మా భాగస్వామ్యం ఉంటుందని వారు పేదలకు హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచకుంటే అన్ని పక్షాలను కలుపుకొని పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు డోనుక దుర్గయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్, సిపిఎం పార్టీ సభ్యులు దొమ్మటి సోమయ్య, కొమ్మనబోయిన పుష్ప, మాలమహానాడు నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి ఎనమాల రాకేష్, డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, మండల అధ్యక్షులు అనపర్తి నగేష్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, సీనియర్ నాయకులు ఎనమాల అంజయ్య, గంపల ప్రవీణ్, కుమార్, వెంకటేశ్వర్లు, నూనె ప్రవీణ్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు వరలక్ష్మి, శ్రీలత, రాధా, వసంత, మంజుల, భవాని, ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులు దస్తరి భాగ్య, గాజుల లక్ష్మి, గౌసియా, యాకమ్మ, భారతమ్మ, ఈశ్వరమ్మ, మోతె చైతన్య, శోభ, సునీత, ఎల్లమ్మ, రేవూరి శ్రీను, శ్రీహరి, మురళి, మంగళపల్లి కృష్ణ, నరసింహ, కొలిపాక సతీష్, గరుగు అయిలమ్మ, బొమ్మకంటి నాగరాణి, రావుల శ్రీహరి, మాలి వెంకన్న, గుజ రవి, నారాయణ, బిక్షపతి పాల్గొన్నారు.

# యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయి

**- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





తొలి అక్షరం, భూపాలపల్లి, నవంబర్ 18:యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఇల్లంద క్లబ్ లో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే వేరువేరుగా మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. యువత వివిధ పోటీల్లో పాల్గొని జిల్లా ప్రతిభను ఢిల్లీ స్థాయికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. జాతీయ యువజనోత్సవం సందర్భంగా యువత తమలోని ప్రతిభను ప్రదర్శించి కీర్తి పొందాలన్నారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు యువతులు చేసిన జానపద నృత్యాలు అలరింపజేశాయి. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ, అవగాహనపై ఎంపీ, ఎమ్మెల్యే విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# మా చిన్నారికి శ్వాస ఆగిపోతోంది!' లక్షల్లో ఖర్చు ఇనుగుర్తి పేద దంపతుల ఆవేదన ఈ వార్త చదివే మీరు, దేవుడు!

**మృత్యువు! కవలల్లో ఒక బిడ్డ మట్టిలో**

**కలిసిపోయిందిమరో బిడ్డ కోసం హాస్పిటల్**

**లోపల ప్రాణయుద్ధం, బయట ఆర్థిక యుద్ధం!**

**అప్పులు చేసి, ఆస్తులు అమ్మి... ఇంకేం లేదు!**

**రోజుకో రూ. 1,00,000 వైద్య ఖర్చుల ముందు**

**కన్నీళ్లే మిగిలాయి!**

**ఆ పసిపాప గుండె చప్పుడు ఆగిపోకూడదంటే...**

**ఈ క్షణం మీ దాతృత్వమే ఆక్సిజన్!**



తొలి అక్షరం ఇనుగుర్తి నవంబర్ 18

ఇనుగుర్తి పేద కుటుంబం నిస్సహాయ పోరాటంమహబూబాబాద్ జిల్లా, ఇనుగుర్తి మండలం కొనుకటివెంకటేష్%-%రమణీ... ఈ పేర్లు ఇప్పుడు దుఃఖానికి చిరునామాగా మారాయి. వారికి కవలలు పుట్టినప్పుడు, ఆ గుడిసెలో దీపావళి వెలిగింది. ఆ పేదరికం కూడా తాత్కాలికంగా మర్చిపోయారు. కానీ, ఆ ఆనందం కేవలం కొద్ది రోజులకే! తీవ్రమైన అనారోగ్యంతో ఇద్దరు పసిపాపలూ ప్రాణాపాయ స్థితిలోకి జారుకున్నారు. వారు పడిన బాధ, చేసిన అప్పులు, అమ్ముకున్న వస్తువులన్నీ నిష్ఫలమయ్యాయి. తమ కళ్లెదుటే మగ చిన్నారి ప్రాణాలు కోల్పోవడంతో, ఆ తల్లిదండ్రులు పూర్తిగా కృంగిపోయారు. కానీ, వారికి ఇప్పుడు ఆ దుఃఖంలో మునిగే సమయం లేదు. ఎందుకంటే, తమ కడుపు కోతను అణచిపెట్టుకుని, మరో చిన్నారిఆడ బిడ్డ ప్రాణాన్ని నిలబెట్టుకోవడం కోసం చివరి పోరాటం చేస్తున్నారు.ఆ తల్లిదండ్రుల గుండె పలికిన ఆర్తనాదం:

మా బిడ్డ వెంటిలేటర్‌పై ఉంది. ఆ మిషన్ మా పాపకు ఊపిరి అందిస్తోంది, కానీ ఆ మిషన్ నడవడానికి డబ్బులు కావాలి. ఆ వైద్యానికి రోజుకు లక్ష రూపాయలు కావాలి. మా చేతిలో ఇప్పుడిక ఒక్క రూపాయి కూడా లేదు. ఇంకేం అమ్మాలో కూడా తెలియడం లేదు! దయచేసి, ఈ వార్త చదివే ప్రతి ఒక్కరూ... మీరొక్క రూపాయి ఇచ్చినా, మా పాపకు అది పది వేల కోట్ల విలువైన ప్రాణదానం! మా బిడ్డ జీవితాన్ని ఆపకండి!"

ఒక చిన్నారి... ఈ లోకంలోకి వచ్చి కనీసం కడుపు నిండా అమ్మపాలు కూడా తాగని చిన్నారి జీవితం... కొన్ని వేల రూపాయల కోసం ఆగిపోకూడదు. మీ చిన్న మనసు, మీ దాతృత్వం ఆ పసిపాపకు రెండవ జీవితాన్ని ప్రసాదిస్తాయి. అత్యవసర వైద్య సహాయం కోసం మీ మానవత్వాన్ని ఈ నెంబర్‌కు పంపండి ఫోన్ పే గూగుల్ పే 7658968321

## పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

**ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్**




**తొలి అక్షరం మహబూబాబాద్ నవంబర్ 18.** పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగ కార్మికులు నిర్వహిస్తున్న ధర్నా, నిరసనకు ఆయన కార్యక్రమంలో మద్దతు తెలిపి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 18 వేల మంది కార్మికులు ఎన్ హెచ్ ఎం మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాలు కాపాడటంలో ముందు వరుసలో ఉంటున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎవరు బయటికి వచ్చిన రాకున్నా కరోనా పేషెంట్లకు దగ్గరుండి వైద్య సేవలు అందించడంలో వారి పాత్ర ఉందన్నారు. చాలీచాలని వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్న కానీ సమయానికి జీతాలు రాక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. గత మూడు నెలల నుండి పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే విడుదల చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔర్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. సమాన పనికి సమాన వేత్తనంతో పాటు. మహిళలకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు ప్రజల ప్రాణాలు కాపాడుతున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించకపోవడం సిగ్గుచేటు అన్నారు ఎన్ హెచ్ ఎం ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి పిఎఫ్, ఈఎస్ఐ తో పాటు హెచ్ఆర్ఏ ని కూడా కల్పించాలన్నారు ఎన్ హెచ్ ఎం కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్ఫర్ విధానాన్ని అమలు చేయాలన్నారు. నర్సింగ్ ఆఫీసర్. ఫార్మసిస్ట్ ఎల్టి, ఏఎన్ఎం రిజల్ట్స్ వెంటనే విడుదల చేసి 30% వెయిటేజ్ ఇవ్వాలన్నారు రానున్నటువంటి రోజుల్లో ఎన్ హెచ్ ఎం ఉద్యోగ కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు చేయక తప్పదు అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం. ఉద్యోగ కార్మికులు, ఏఐటియుసి నాయకుడు జలగం ప్రవీణ్ పాల్గొన్నారు.

**కశ్మీర్ టు కన్యాకుమారి సైక్లింగ్ రైడ్**

**పూర్తి చేసిన నాగరాజు,రామారావు**

**అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికిన ట్రైసిటీ రైడర్స్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి**



కశ్మీర్ టు కన్యాకుమారి సైక్లింగ్ రైడ్ 4000 కి మీ 16 రోజుల లో పూర్తి చేసి వస్తున్న వరంగల్ వాసులు నాగరాజు జిల్లా ఫైర్ అధికారి ములుగు, రామారావు ప్రయివేట్ ఉద్యోగి లకు మన ట్రైసిటీ రైడర్స్ వరంగల్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికారు. వీరు నవంబర్ 1 వ తేదీన శ్రీనగర్ లో మొదలై నవంబర్ 16 వ తేదీన కన్యాకుమారి చేరుకున్నారు.ఆసియా లో అతి కష్టమైన మరియు పెద్దది ఈ సైక్లింగ్ రూట్ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ఫిట్ ఇండియాలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఆఫర్స్ అండ్ స్పోర్ట్స్ వారు ఇండియా లో మొట్ట మొదటిసారిగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైక్లింగ్ ఎక్స్పిడేషన్. "%ూా =×ణజు ఖీూ= ఖచీ×ఏ%"నిర్వహించిన ఈ రైడ్ లో ఇండియాలోని 31 స్టేట్స్ నుంచి దాదాపు 3000 వేల మంది సైక్లిస్ట్ అప్లై చేసుకోగా 150 మందిని ఎంపిక చేశారు. ఈ రైడ్ ఆర్గనైజ్డ్ డేర్ టు గేర్ వారు రోజుకు దాదాపు 250 కి మీ దూరం ప్రయాణించే విధంగా ప్లాన్ చేశారు.ఈ సందర్భంగా సైక్లింగ్ రైడ్ సాహసం గురించి వారు మాట్లాడుతూ "కాశ్మీర్ నుంచి ప్రయాణం మొదలు జమ్మూ చేరుకోవడం కాశ్మీర్ అందాలు అదొక అందమైన అనుభూతిని కలిగిస్తుంది. జమ్మూ, దొప్రా,ఢిల్లీ కి మూడవ రోజు చేరుకొని మరుసటి రోజు గేట్ వే ఆఫ్ ఇండియా మీదుగా పింక్ సిటీ జైపూర్ చేరుకొని అక్కడి పింక్ సిటీ అందాలు, వారి వేష ధారణ చూస్తూ ఉదయపూర్ నుండి గోద్రా చేరుకొని మరుసటి రోజు STATUE OF UNITY సర్దార్ వల్లభాయ్ పటేల్ %ూూూఖజు% నీ సందర్శించడం జరిగిందని,అక్కడి నుండి ధోలే, బీడ్ నుంచి మహారాష్ట్ర సోలాపూర్ అక్కడి నుండి కర్ణాటక ఇల్కల్ , సిరా, తమిళనాడు లోని ధర్మపురి, దిండిగల్ నుండి గమ్యస్థానం కన్యాకుమారి చేరుకోవడం జరిగిందని తెలిపారు.ఈ అవకాశం కల్పించిన కేంద్రప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ,అలాగే మమ్మల్ని ప్రోత్సహించిన వరంగల్ ట్రైసిటీ సైక్లిస్తులు చంద్రశేఖర్ రెడ్డి,రవికుమార్, గోపి, జయరాజు,విద్యాసాగర్ ఇతర మిత్రులకు ధన్యవాదములు తెలిపారు.

**మార్కెట్ బైలాకు విరుద్ధంగా లక్ష్మీపురం కూరగాయల మార్కెట్**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్**



వరంగల్ నగరం లక్ష్మీపురం మాడల్ కూరగాయల మార్కెట్లో జరుగుతున్న దోపిడీని అరికట్టి రైతుల పంటలకు సరైన ధర వచ్చే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ కు మెమొరాండం అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన కూరగాయ పంటలను మార్కెట్ కు తీసుకొస్తే వ్యాపారులు ఇష్టారాజ్యంగా తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ మార్కెట్ బైలా కు విరుద్ధంగా వ్యాపారులే సొంత ఖర్చులకు ఏదో ఒక సందర్భంలో టెండర్ అనే విధాన్ని వారికి వారే ప్రకటించుకొని ఆ రోజు రైతులు తీసుకొచ్చిన కూరగాయ పంటలను తక్కువ ధరకు కొనుగోలు చేయడం జరుగుతుంది. దీని వలన మార్కెట్ కు వచ్చే ఆదాయం,రైతులకు వచ్చే ఆదాయాన్ని కొల్లగొట్టడం జరుగుతుంది దీనిపై 2023లోనే రైతు సంఘ ఆధ్వర్యంలో ఉన్నత అధికారులకు తెలియజేయగా ఇట్టి టెండర్ ను రద్దు చేయడం జరిగిందన్నారు.ఈ మధ్యకాలంలో మళ్లీ వ్యాపారస్తులు కూరగాయ మార్కెట్లో టెండర్లు మళ్లీ వారికి వారే ప్రకటించుకోవడం రైతులు తెచ్చిన పంట తక్కువ ధర కొనుగోలు చేయడం,వినియోగదారులకు ఎక్కువ ధరకు అమ్ముకోవడం జరుగుతుందని ఈ విషయంలో మార్కెట్ అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని జిల్లా అదనపు కలెక్టర్ కు తెలియజేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులు స్వేచ్ఛగా పంట అమ్ముకునే విధంగా,మార్కెట్ కు ఆదాయం వచ్చే విధంగా చూడాలని సోమిడీ శ్రీనివాస్ అన్నారు.తక్షణమే వరంగల్ మాడల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ లో కింది డిమాండ్లను అమలు చేయాలి కోరారు.టెండర్ విధానాన్ని పాటించని వ్యాపారుల లైసెన్సులను రద్దు చేసి,టెండర్లో వచ్చిన లక్షల రూపాయలను మార్కెట్ కార్యాలయానికి జమ చేయాలి.ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.మార్కెట్లో రైతుల పంటను స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశాలు రైతులకు కల్పించాలని పై డిమాండ్లను తక్షణమే అమలు చేస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అదనపు కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షులు ఊరటి హంసల్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బల్లు ఎల్లయ్య రవీందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యగారిపల్లి హనుమాన్ దేవాలయంలో 'మఖరతోరణ స్థాపన' అఖండ మహోత్సవం:



వైదిక మంత్రోచ్ఛారణల మధ్య మఖరతోరణ ప్రతిష్ఠాపన

గ్రామశ్రేయస్సుకై నిబద్ధత చాటిన ప్రధాన దాత భుక్య శోభన్‌బాబు

"గ్రామ శ్రేయస్సు కోసం మరింత సేవ చేస్తా": దాత శోభన్‌బాబు హామీ

ఐకమత్యానికి నిదర్శనంగా నిలిచిన గ్రామ పెద్దల, అతిథుల సమక్షం



**తొలి అక్షరం ఇనుగుర్తి నవంబర్ 18**ఇనుగుర్తి మండల కేంద్రంలోని అయ్యగారిపల్లి గ్రామ చరిత్రలో చిరస్మరణీయమైన ఘట్టంగా నిలుస్తూ, శ్రీ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మఖరతోరణ స్థాపన మహోత్సవం నేడు అపారమైన భక్తి పారవశ్యం నడుమ దిగ్విజయంగా పూర్తయింది. గ్రామ ప్రజలంతా సంఘీభావంతో పాల్గొని, ఈ పుణ్యకార్యాన్ని అద్భుతమైన మహోత్సవంగా తీర్చిదిద్దారు. గ్రామంలో సౌభ్రాతృత్వం, అభ్యున్నతి సదా వర్ధిల్లాలని కాంక్షిస్తూ, భక్తులు వేద పండితుల మార్గదర్శనంలో సంప్రదాయబద్ధంగా పూజాది కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ మహోత్సవం ఉదయం గణపతి పూజతో ప్రారంభమై, ఆపై కలశ పూజ, మఖరతోరణ స్థాపన, పంచామృతాభిషేకం, చందన%-%ఆకు పూజ, మహా హారతి వంటి సకల పూజా కార్యాలు ఆలయ పూజారి ఫణి స్వామి చే శాస్త్రోక్తంగా జరిపించబడ్డాయి. ఆలయ ప్రాంగణం 'గోవింద', 'విజయ హనుమాన్' అనే భక్తి నినాదాలతో ప్రతిధ్వనించి, అణువణువూ ఆధ్యాత్మికతతో నిండిపోయింది. గ్రామం మొత్తం ఒకే కుటుంబంగా ఆలయ కార్యక్రమానికి ఏకమవ్వడం గ్రామ ఐకమత్యాన్ని లోకానికి చాటింది.

ఈ ప్రతిష్ఠాత్మక మఖరతోరణ స్థాపనకు ప్రధాన దాతగా భుక్య శోభన్‌బాబు వ్యవహరించారు. ఆలయ అభివృద్ధి, గ్రామాభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న అచంచలమైన సేవా నిబద్ధతను గ్రామ పెద్దలు, భక్తులు ముక్తకంఠంతో ప్రశంసించారు. ప్రతి సామాజిక, గ్రామోత్సవంలో ముందుండే శోభన్‌బాబు గారు, అయ్యగారిపల్లి యువతకు, ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు కొనియాడారుశోభన్‌బాబు మాట్లాడుతూ... "ఇది గ్రామ శ్రేయస్సు కోసం చేసిన చిన్న భక్తి మాత్రమే. మా కుటుంబం గ్రామానికి, ఆలయానికి సేవ అందించడం పట్ల అత్యంత సంతోషంగా ఉంది. భవిష్యత్తులో కూడా శ్రీ హనుమాన్ స్వామి ఆశీస్సులతో ఆలయ పురోగతికి, గ్రామ అభివృద్ధికి మరింత నిబద్ధతతో సేవ చేస్తానని తెలియజేస్తున్నాను" అని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు సహా అనేక మంది గ్రామ ప్రముఖులు, ప్రత్యేక అతిథులు హాజరై మహోత్సవానికి మరింత గౌరవాన్ని చేకూర్చారు. ముఖ్యంగా మాలోత్ మంజుల , చిన్న మంగ్య నాయక్ గారు, మాలోత్ మంగ్య నాయక్ గారు, మమిడి జనార్దన్ , మమిడి అశోక్ , భుక్య లక్పతి , కృష్ణమూర్తి , భుక్య రమేష్ నాయక్, మమిడి సోమయ్య తదితరుల సమక్షం గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. పూజారి ఫణి స్వామిచే గ్రామ ప్రజలకు స్వామి దివ్య ఆశీర్వచనం అందించి, అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేయబడ్డాయి. ఈ మహోత్సవం గ్రామంలో భక్తి-సేవా భావనను మరింత పటిష్టం చేసింది.

## దేశ రాజధానిని కదిలించబోతున్న దళిత గర్జన 'హలో మాలఛలో ఢిల్లీ'

రాజ్యాంగంపై పెరుగుతున్న దాడులకు

సమాధానంగాదళిత స్వరమే ఢిల్లీలో మార్మోగాలి

అంబేద్కర్ ఆత్మస్ఫూర్తితో మాల మహానాడు,

సమాన హక్కుల కోసం దేశవ్యాప్తంగా

యుద్ధరంగం సిద్ధం

ఇనుగుర్తి నుంచి జాతీయ వేదిక వరకుఒక్క

స్వరం%ొ% ఒక్క లక్ష్యం: దళిత దౌర్జన్యాలకు

తెరదించాలి



**తొలి అక్షరం ఇనుగుర్తి, నవంబర్ 18:**
దళితుల ఆత్మగౌరవం, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న అన్యాయాలపై ఒక్కటి కావాల్సిన సమయం వచ్చిందని మాల మహానాడు నాయకులు హెూరెత్తించారు. 'హలో మాల%-%ఛలో ఢిల్లీ' రాజ్యాంగ హక్కుల సాధన సభను మహాస్థాయిలో విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ పిలుపునిస్తూ ఇనుగుర్తి ప్రజల్లో పోరాట జ్వాలను రగిలించారు.

మంగళవారం అంబేద్కర్ సెంటర్‌లో మండల మాల మహానాడు అధ్యక్షుడు నాగెల్లి సుధీర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కరపత్రం ఆవిష్కరణతో ప్రారంభమైన కార్యక్రమం, దళిత హక్కుల కోసం శంఖారావంలా మారింది.

"రాజ్యాంగాన్ని సనాతన మార్చాలని చూస్తున్నారు%ొ% దళిత సమాజం మౌనంగా ఉండదు" ఎ ఆశోద భాస్కర్

ఈ సందర్భంగా మాట్లాడిన ఆశోద భాస్కర్ దేశం మొత్తం రాజ్యాంగంపై ప్రమాదకర దాడులు జరుగుతున్నాయని, మతోన్మాద, మనువాద శక్తులు రాజ్యాంగ స్ఫూర్తిని నాశనం చేసేందుకు విచ్చలవిడిగా కుట్రలు పన్నుతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై షూ విసిరే ప్రయత్నం, హర్యానా ఐపీఎస్ పురన్ కులం పేరుతో వేధింపులకు గురై మరణించిన ఘటను ఇవన్నీ సంచలనమే కాకుండా దేశ ప్రజాస్వామ్యానికి ముప్పని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు."అంబేద్కర్ పేరు పార్లమెంట్క%మాల-%మహార్ కులాల కోసం ప్రత్యేక కమిషన్ కావాలి" ఎ చిట్టిమల్ల మహేష్

జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్ మాట్లాడుతూ పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టడం ద్వారా దేశం రాజ్యాంగ నిర్మాతకు నిజమైన గౌరవం చెల్లిస్తుందని చెప్పారు. మాల, మహార్, అనుబంధ కులాల అభివృద్ధికి ప్రత్యేక జాతీయ కమిషన్ అత్యవసరం అని పేర్కొన్నారు. శాస్త్రీయ ఆధారాలు లేకుండా అమల్లోకి తెచ్చిన %+ూ 99, +ూ% 20 రాజ్యాంగ వ్యతిరేకమని వెంటనే పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు దార్ల రామ్మూర్తి, పప్పుల వెంకన్న (108), బేతమల్ల చంద్రయ్య, సీనియర్ నాయకులు నాగెల్లి బిక్షం, మోటమరి యాకసాయిలు, యనమల్ల దర్గయ్య, ఎలమద్రి ప్రభాకర్, పగిడిపల్లి ప్రభుదాస్, ఇతర ప్రముఖులు నాగెల్లి వెంకన్న ఎర్రం విజయ్ కుమార్, పప్పుల కుమారస్వామి, యనమల్ల యాకయ్య, పప్పుల అంజి, చిదురు రాము, చీదురు హరీష్, అనిల్, మనోహర్ తదితరులు పాల్గొని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.

## రామోజీ తండాలో అగ్ని ప్రళయం బాలాజీ కుటుంబం కష్టాల్లో అండగా కాంగ్రెస్ నేతలు

ఒక్క మినిట్లో మంటల్లో మునిగిన ఇల్లు ఎ షార్ట్

సర్క్యూట్ శిథిలాలు మాత్రమే మిగిల్చింది

బాధితులకు ధైర్యం చెప్పిన ఏదల్ల యాదవ రెడ్డి

సహా నేతల బృందం



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 18**
నెల్లికుదురు మండలం (రామోజీ తండా) లో భూక్యా బాలాజీ ఇంట్లో జరిగిన షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదం గ్రామాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది క్షణాల్లోనే మంటలు భగ్గుమన్నాయి ఇల్లు పూర్తిగా దగ్ధమై కుటుంబం ఆవేదనలో మునిగిపోయింది విషయం తెలుసుకున్న మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదల్ల యాదవ రెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్చు వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ వొలబోజు వెంకటేశ్వర్లు వెంటనే అక్కడికి చేరుకుని బాలాజీ కుటుంబాన్ని పరామర్శించారు ఎలాంటి పరిస్థితుల్లోనైనా మీకు అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు లాలు నాయక్, ఉపేందర్, వెంకన్న, ఓ బి సి మండల అధ్యక్షులు ఆకుల నర్సయ్య, పెరుమాండ్ల జగన్ బాబు, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు ఆకుల నాగయ్య, మాజీ ఉపసర్పంచ్ నిధనపెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి నిత్యావసర సహాయం చేయడానికి ముందుకొచ్చారు గ్రామస్తులు కూడా ఐక్యంగా నిలిచి బాలాజీ కుటుంబానికి తోడుగా నిలుస్తున్న అని అన్నారు

### సిరిపురం మార్కెట్లో ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలి

లారీల కొరతను నివారించాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 18:** సిరిపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలిచిపోయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి లారీల కొరతను నివారించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వ అధికారుల నుండి డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా లారీలు రాక 1400 బస్తాల దాన్యం నిలిచిపోవడంతో రైతు సంఘం -సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన చేసి రైతులతో మాట్లాడి సమస్య అడిగి తెలుసుకుని అనంతరం మాట్లాడుతూ గత నెల 15 రోజులుగా రైతులు మార్కెట్లో ధాన్యం పోసి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇంకా 60 దాన్యం రాశులు ఉన్నవని రబి సీజన్ ప్రారంభం కావడంతో రైతులు ఓవైపు దున్నకాలు మొదలుపెట్టి మరోవైపు మార్కెట్లలో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దాన్యం అమ్ముడుపోక చేతిలోకి డబ్బులు రాక పెట్టుబడులకు ఇబ్బంది అవుతుందని వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి లారీల కొరతను నివారించాలని అన్నారు.దాన్యం కొనుగోలు చేయగానే రైతుకు ట్రక్ షీట్ ఇవ్వకుండా రైస్ మిల్లులో దించిన తరువాత ఇవ్వడంతో రెండు రోజులు ఆలస్యంగా దించడంతో తరుగుడు ఏర్పడి రైతులకు కోత విధిస్తున్నారన్నారు. సివిల్ సప్లై డిఎం తో ఫోన్లో సంప్రదించి విన్నవించగా సమస్యను పరిష్కరించేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బలుగూరి అంజయ్య, మాజీ ఎంపిటిసి బడుగు రమేష్, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, నాయకులు దోమలపల్లి నరసింహ, దాడి మల్లారెడ్డి, కట్ట లక్ష్మా రెడ్డి, మార్తా భూపాల్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పోలిశెట్టి అనిల్ కుమార్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 18:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో అర్బన్ కాలనీ 16వ వార్డ్ కు చెందిన బీడీ కార్మికురాలు బొద్దుల రాజేశ్వరిది చేనేత కుటుంబం చేతివృత్తులు, ఉపాధి లేకపోవడం ఇటీవల కుటుంబ యజమాని మృతి చెందారు. దీంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతు కనీసం నిత్య అవసరమగు సరుకులు కూడా తెచ్చుకోలేని పూట గడవని పరిస్థితి. ప్రభుత్వం గానీ ఎవరు ఆదుకోవడానికి ముందుకు రాకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్,మాజీ జిల్లా గ్రంథాలయ సభ్యులు పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ పోలిశెట్టి అనిల్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.గత కొన్ని రోజుల క్రితం భర్త బొద్దుల సుధాకర్ చేనేత కార్మికుడు "మొగ్గం" నేత గత రెండు నెలల క్రిందట గుండె పోటుతో ఆకస్మికంగా చనిపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది ఏర్పడింది. కొడుకు కూలి నిమిత్తం బయట దేశంలో పని కూలి పనులకు వెళ్ళాడు. ఇంట్లో వంటరిగా ఉంటుంది. తన ఆర్థిక పరిస్థితి బాగాలేదు తినడానికి తిండికి ఇబ్బంది ఉందని తెలియజేయడంతో వారి కుటుంబానికి పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 5000/-రూపాయలు ఆర్థికంగా సాయం చేసి ఒక నెలకు సరుకులకు సరిపడే విధంగా సాయం చేయడం జరిగింది. భవిష్యత్లో వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వస్తుపుల అభినేయ, బాలు, గోపి, రమేష్, సతీష్, రవి,తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి షాట్ పుట్ లో ఎంపికైన నిత్యశ్రీ

నిత్యశ్రీని అభినందించిన న్యూ డైమన్షన్ ఉన్నత పాఠశాల

యాజమాన్యం







తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,నవంబరు18:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని న్యూ డైమెన్షన్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి నిత్యశ్రీ 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025 రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ 14 నుండి 16వరకు నిర్వహించారు. ఈ అథ్లెటిక్స్ విభాగంలో షాట్ ఫుట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయిలో జూనియర్ కేటగిరికి ఎంపిక కావడంతో పాఠశాల యాజమాన్యం,తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ పులిమామిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ షాట్ ఫుట్ లో రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రతిభ ప్రదర్శించి జాతీయ స్థాయిలో ఎంపిక అయిన మా పాఠశాల విద్యార్థి నిత్యశ్రీ భవిష్యత్ లో మంచి క్రీడాకారిణిగా ఎదగాలని కోరుకున్నాను అని అన్నారు.మా పాఠశాల తరుపున నిత్యశ్రీకి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. మధ్యప్రదేశ్ లో జరగనున్న జాతీయ స్థాయి షాట్ ఫుట్ పోటీల్లో విజేతగా నిలిచి యాదాద్రి భువనగిరి జిల్లాకి మా పాఠశాలకి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సూచిత్ర సుభాష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రూపాలి బిదారి, స్పోర్ట్స్ ఇంచార్జ్ విష్ణు రెడ్డి , పి ఈ టి లు నరేష్ , లక్ష్మి , పాఠశాల కోచ్ బృందం , ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వారోత్సవాలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 18:**బాలల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మంగళవారం రోజు (18-11-2025)ఆత్మకూరు(ఎం) మండలం కస్తూర్బా పాఠశాలలో బాలల హక్కులు, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మరియు 1098,100, 112 టోల్ ఫ్రీ నెంబర్ల తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి డబ్ల్యూ సి మెంబర్ కునగల మల్లేశం హాజరై మాట్లాడుతూ బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని భవిష్యత్తుకు బడిలోనే పునాదులు వేసుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.పాఠశాల ఎస్ఓ పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య, పిఎల్వీ(పారా లీగల్ వాలంటీర్లు కానుగంటి శ్రీశైలం,అలుగోజు విజయలక్ష్మి,ఎండి మౌలానా,డిసిపియు యూనిట్ సభ్యులు శ్వేత, ఉపాధ్యాయునీలు, సిబ్బంది రచ్చ భారతి,ఏటీఎస్ఓ సరిత, అంజుమారా, జవీద్ సుల్తానా మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రామన్నపేట రైతు వేదికలో అగ్రీ లీగల్ క్లినిక్

### హాజరైన లీగల్ సెల్ సభ్యులు కానుగంటి శ్రీశైలం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు18:**యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదిక నందు లీగల్ సర్వీసెస్ అధ్వర్యంలో ఆగ్రీ క్లినిక్ (వ్యవసాయ న్యాయ సహాయ సలహా కేంద్రం) ఏర్పాటు చేశారు. ఈ క్లినిక్ నందు లీగల్ సర్వీసెస్ నుండి కానుగంటి శ్రీశైలం హాజరైయ్యారు. ఇక్కడ రైతులకి కావలసిన భూ చట్టాలు, వయో వృద్దులు సంక్షేమం, వ్యవసాయ అనుబంధ న్యాయ సలహాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఏదైనా సమస్యలు ఉన్న ప్రతి మంగళవారం, శుక్రవారాలలో ఇక్కడ క్లినిక్ నందు అందుబాటులో ఉండనున్నట్లు, రైతులు హాజరవడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఇంటింటికి గ్రామీణ కుటుంబ సర్వే

### పాలకులు మారిన ప్రజల బతుకులు మాత్రం మారడం లేదు

### గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక కుంటుపడిన అభివృద్ధి

### సిపిఎం పార్టీమండల కార్యదర్శి వేముల బిక్షం



యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం రోజున ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఇంటింటికి గ్రామీణ కుటుంబ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం పాల్గొని గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామీణ కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని గ్రామంలో అనేక రకాలుగా అన్ని వర్గాల ప్రజల సమస్యలు నెలకొన్నాయని పాలకులు మారుతున్నారు తప్ప ప్రజల బ్రతుకులు మారడం లేదని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి మొత్తం కుంటుపడిందని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని అన్నారు. ప్రజలకు కావాల్సింది గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని గ్రామంలో మొత్తం పూర్తిస్థాయిలో అండర్ డ్రైనేజీతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు.తిమ్మాపురం నుండి సర్వేపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు వేయాలి.తిమ్మాపురం గ్రామంలో కొత్త పింఛన్లు,సిసి రోడ్లు,వైకుంఠధామం,స్మశాన వాటిక వరకు సీసీ రోడ్డువెంటనే ప్రారంభించాలని వీధిలైట్లు వేయాలని అన్నారు.ఈ సర్వే ద్వారా గ్రామంలో ప్రజల వద్ద అనేకమైనటువంటి సమస్యలు మా దృష్టికి వస్తున్నాయని భవిష్యత్తులో ఈ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే దిశగా సిపిఎం పార్టీ నాయకత్వం పనిచేస్తుందని తెలిపారు.ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రాచమల్ల సత్తయ్య,తుమ్మల సత్యనారాయణ రెడ్డి,కోసన బుచ్చయ్య, తోలుపునూరి నరసయ్య,బొంత మల్లయ్య, వేముల నర్సయ్య,తోటకూరి రామయ్య, నర్సయ్య,బొంత లక్ష్మయ్య,మేడోజు శ్రీనివాస చారి,పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వధించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజాగోపాల్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 18:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ముద్దాపురం క్రాస్ రోడ్లో ఉన్న శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్లో జరిగిన వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ రాంరెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.వీరివెంటా కాంగ్రెసు పార్టీ నాయకులు వాకిటి అనంత రెడ్డి, బండారు నర్సింహారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# నవీన్ నికోలస్ డైరెక్టర్ ఆఫ్ ద స్కూల్ ఎడ్యుకేషన్ చే ప్రశంసలు పొందిన

# జడ్పీహెచ్ఎస్ ఇంద్రపాలనగరం ఫిజికల్ డైరెక్టర్ పెద్దబోయిన. మణి





**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 18:** గత వారం లో వచ్చిన తన ప్రభుత్వ పాఠశాలలో తన పిల్లలను చదివిస్తున్న ఉపాధ్యాయుడు శీర్షిక ఆధారాన్ని చేసుకుని తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ సోమవారం నాడు డైరెక్టర్ కార్యాలయము హైదరాబాద్ నందు ప్రశంసించి సన్మానించారు ఈ రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను మరియు ప్రభుత్వ ఉపాధ్యాయుల పిల్లలను మంచి కార్పోరేట్ కాన్వెంట్ స్కూల్లో చదివిస్తున్నారు కానీ మణి తన పిల్లలను తను పనిచేసేటటువంటి ప్రభుత్వ పాఠశాలలోనే తన పిల్లలను చదివించడం గొప్ప విషయమని కొనియాడారు నా ఈ సన్మానానికి ముఖ్యకారకులు మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శేఖర్ సార్ ఇచ్చినటువంటి మోటివేషన్ మా పాఠశాల ఉపాధ్యాయ బృందం బోధించే మంచి విద్యాబోధన వలన మా పిల్లల భవిష్యత్తు మా ఈ ప్రభుత్వ పాఠశాలలోనే జరుగుతుంది అని నేను గుర్తించి మా పిల్లలను మా పాఠశాలలోనే అడ్మిషన్ చేయడం జరిగింది అని మణి తెలిపారు తన పిల్లలతో పాటు ప్రభుత్వ పాఠశాల ఇంద్రపాలనగరంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి తన సొంత ఖర్చులతో సుమారు 16 వేల రూపాయల ఖర్చుతో ప్రతి విద్యార్థికి టై బెల్టు ఇవ్వడం జరిగింది ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం ద్వారా తాను ఈ స్థాయిలో ఉన్నాను అని అది కేవలం తన ప్రభుత్వ పాఠశాలలో చదవడం ద్వారా . ఉపాధ్యాయుల పనితీరు చాలా గొప్పగా ఉండడం ప్రతిజిప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఎంతో గొప్ప చదువులు చదివిన ఉపాధ్యాయులు ఉండడం ఉపాధ్యాయుడు అంటే ఈ సమాజాన్ని తీర్చిదిద్దే గొప్ప వ్యక్తి అని తమ పాఠశాలలో ఉపాధ్యాయులు మంచి నాణ్యమైన విద్య విద్యార్థులకు అందించడం చూసి తన పిల్లలు కూడా తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చదవాలని నిర్ణయించుకుని తన పిల్లల్ని గొప్ప ప్రయోజకులుగా చేయాలని ఇంద్రపాలనగరం ప్రభుత్వ పాఠశాలలో చదివించడం జరుగుతుంది అని తెలిపినారు

# వరంగల్ జిల్లాకు జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డు

### జాతీయస్థాయిలో విరాజిల్లిన వరంగల్ జిల్లా ఖ్యాతి

### దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి - 2 లో వరంగల్ జిల్లా కు ప్రధమ స్థానం...

### న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

### అవార్డు లభించడం పై సంతోషం వ్యక్తం చేసిన కలెక్టర్ డా.సత్య శారద






మరోసారి జాతీయ వేదికపై వరంగల్ జిల్లా ఖ్యాతి విరాజిల్లింది.వరంగల్ జిల్లాకు జల అవార్డుల్లో భాగంగా జల సంచాయి-జన్ భాగీదారి అవార్డు లభించింది. కేంద్ర ప్రభుత్వం జల్ శక్తి అభియాన్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో 2024-2025 సం.కు సంబంధించి "జల సంచాయ్ -జన్ భాగీదారి 1.%వా%" అవార్డు కు దక్షిణ భారత దేశం లో జల సంరక్షణ కేటగిరి - 2 లో వరంగల్ జిల్లా కు తొలి స్థానం దక్కిన తరుణం లో మంగళవారం డిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమం లో కేంద్ర జలశక్తి మంత్రివర్యులు సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అవార్డు స్వీకరించారు.అవార్డు లభించడంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పందిస్తూ జిల్లాకు జలసంచాయ్-జన్ బాగీదారిలో తొలి స్థానం దక్కడంతో పాటు అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.అధికారుల సమష్టి కృషి,ప్రజల విలువైన భాగస్వామ్యంతో ఈ ఘన సాధ్యమైందని స్పష్టం చేశారు.ప్రజల భాగస్వామ్యం తో నీటి సంరక్షణ పనులను జిల్లాలోని ప్రజల భాగస్వామ్యంతో 42,342 ఇంకుడు గుంతలు, 8,013 సేద్యపు కుంటలు, 260 చేప పిల్లల పెంపకం కుంటలు, మట్టి కట్టలు, రాక్ పిల్ డ్యామ్ లు, కాంటూరు కందకాలు రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, బోరు బావుల పునరుద్దరణ పనులు, ఫీడర్ కాలువలు, చెక్ డ్యామ్ లు, గ్రామాలలో బోరు బావుల వద్ద వృధా గా పోయే నీటిని భూమిలోకి ఇంకే విధంగా రీఛార్జ్ పిట్ లతో పాటు రైతుల భూములలో డ్రిప్ ఇరిగేషన్, అటవి భూములలో కందకాలు, చిన్న ఊట కుంటలు మొదలైన నీటి సంరక్షణ పనులను చేయడం జరిగిందని ఈ నీటి సంరక్షణ పనుల వలన జిల్లాలో భూగర్భ జలాలు పెరిగాయని ఇట్టి అవార్డు తో పాటు జిల్లా కు రూ.కోటి రూపాయల నగదు కూడా దక్కిందని అన్నారు.అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులకు,సహకారాన్ని అందించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.అవార్డు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు,జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి రామిరెడ్డి ఉన్నారు.వరంగల్ జిల్లాకు జల సంచాయ్- జన భాగీదారి అవార్డు లభించడంపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఈ పాపం ఎవరిది?





### అకాలవర్షానిదా!

### లక్షలు నష్టపోయిన రైతుదా!

తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 18:

వడ్లు తడిసిన రైతులను పరామర్శించిన ఎమ్మెల్యేదా

తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలి అని చెప్పిన జిల్లా కలెక్టర్ దా

నాకు ఒడ్లు నల్లగా అయినాయి నాకు అవసరం లేదు అని వడ్ల లారీ వాపస్ పంపు అని చెప్పిన జిల్లా అధికారి అయిన సివిల్ సప్లై ఏ.డి దా?

వడ్లు కొనని మిల్లు ఓనర్దా!రామన్నపేట మండలం ఇస్కిల్ల గ్రామానికి చెందిన రైతు సుమారుగా 10 ఎకరాలు కౌలుకు చేస్తున్నాడు వడ్లు తీసుకుని వచ్చి మునిపంపుల మార్కెట్లో పోసిన ఎండుతున్న తరుణంలో అకాల వర్షానికి భారీ వర్షానికి మార్కెట్లో పోసిన వడ్లు తడవడం ద్వారా రైతుల వడ్లు కాలువల్లో కొట్టుకుపోవడం ద్వారా స్థానిక ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు యాదాద్రి జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు వచ్చి దుబ్బాక మునిపంపుల పల్లివాడ గ్రామ రైతులకు భరోసా ఇచ్చి నల్లగా మారిన ఒడ్లను తప్పకుండా కొంటామని హామీ ఇచ్చారు

ఇస్కిల్లా గ్రామానికి చెందిన మేడ బోయిన నరసింహ కౌలుకు సుమారు పది ఎకరాల భూమి చేస్తుండగా మొత్తం 355 బస్తాలు అతనికి పండడం జరిగింది అట్టి ఒడ్లను నల్లగా మారినాయి అనే వంకతో రైతుతో నీ ఇష్టం అని చెప్పగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నేను ఏమైనా నష్టం ఉంటే భరిస్తా అని చెప్పిఅట్టివోడ్లను అతని ఇష్ట ప్రకారం స్థానిక వ్యవసాయ అధికారులు సర్టిపై చేసి స్థానిక మిల్లు దగ్గరికి తీసుకువెళ్లగాఆ మిల్లు వారు జిల్లా సివిల్ సప్లై అధికారులతో మాట్లాడగా ఆయన కాస్త రూల్స్ అండ్ రెగ్యులేషన్ మాట్లాడుతూ లారీని తిరిగి వాపస్ పంపు అని ఆదేశం జారీ చేశారు ఎంత బ్రతిమిలాడిన అట్టి వడ్లను తిరిగి నాలుగు రోజుల తర్వాత వాపస్ పంపించడం జరిగినదిఅన్నమో రామచంద్ర అంటూఅవేవోడ్లను బ్రోకర్లకు క్వింటాలకు 19 00 చొప్పున ఆ రైతు అమ్మడం జరిగినది లక్ష రూపాయలు రైతు నష్టపోవడం జరిగినదిఈ పాపం ఎవరిది

రైతుదాజిఉక్కుమ్ జారీ చేసిన జిల్లా అధికారిదా

అకాల వర్షానికి రైతుల పరామర్శించిన ప్రజాప్రతినిధులుదా

అకాల వర్షానిదా

తిరిగి రైతే నష్టపోయాడు తప్ప

ఉకుం జారీచేసిన జిల్లా అధికారి నాకు ఒడ్లు వద్దు అన్న మిల్లు ఓనర్ బాగున్నారు తప్ప రైతు ఆగమయ్యాడు

## నీలమ్మకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేత



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 18:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో మంగళవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో 2వ వార్డులో అనారోగకారంగా ఉన్న నీలమ్మకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎజాస్, కల్వకుంట్ల లోకేష్,జూకాంటి సంపత్,7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాసుల భాస్కర్, కంసాని మహేష్,దూసరి ఆంజనేయులు, మోతే వెంకటేష్, మోతే తిరుపతి, గడ్డమీద సాయినాథ్,మార్క్, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస శివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే జీఎస్సార్





తొలి అక్షరం/ గణపురం, నవంబర్ 18: మండలంలోని బుద్ధారం గ్రామంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసంలోని మాస శివరాత్రి సందర్భంగా మంగళవారం నిర్వహించిన లక్ష బిల్వర్చన, రుద్ర హోమం పూజా కార్యక్రమాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఆలయ పురోహితుల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రాంత ప్రజలు శాంతి, సమృద్ధి, అభ్యుదయం కలగాలని స్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ కార్యక్రమం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 18:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మంగళవారం రోజు అన్ని గ్రామాల సొసైటీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వాకిటి శ్రీహరి,తెలంగాణ ప్రభుత్వ విప్ శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,మత్స్య పారిశ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయి కుమార్,రాష్ట కార్యదర్శి జానకిరామ్,జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారావు,మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లుల సహకారంతో పల్లెపహాడ్, పారుపల్లి,కొరటికల్,మోరిపిరాల, రహీమ్ ఖాన్ పేట,ఖప్రాయిపల్లి,తుక్కపురం,కూరెళ్ళ,రాయిపల్లి ,పల్లెర్ల సొసైటీలకు చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సలీం, నరేష్,చరణ్,సయిాద్,సొసైటీల అద్యక్ష,ప్రధాన కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి,తెలంగాణ ప్రభుత్వ విప్ శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,మత్స్య పారిశ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయి కుమార్,రాష్ట కార్యదర్శి జానకిరామ్లుకు చేప పిల్లలు పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## షాద్ నగర్ ఎస్సై శరత్ కుమార్ బదిలీ



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 18**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సి. శరత్ కుమార్ కు బదిలీ జరిగింది. శరత్ కుమార్ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి సైబరాబాద్ ఎస్ఓటి విభాగానికి బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా చాలా కాలం పాటు ఇక్కడ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శరత్ కుమార్ విధి నిర్వహణలో చురుకుగా కదిలే వాడని ఫిర్యాదులపై త్వరగా స్పందించేవాడని ఏసిపి లక్ష్మీనారాయణ స్థానిక సీఐ విజయ్ కుమార్ అతని సేవలను ప్రశంసించారు.

## భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్వర్యంలో కార్తీక మాసం వనభోజనాలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 18:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఐకానిక్ వెంచర్లో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో కార్తీక మాసం వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని,పూజలు నిర్వహించి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని కుంకుమార్చన చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి, పిఐకానిక్ వెంచర్ సిఎంటి పల్లె శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కస్తూరి మాధురి బుల్లెట్,మహిళా ఉపాధ్యక్షురాలు శామకూర చిత్ర మధు,ఆలేరు పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ ఎలగల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# మిల్లెట్స్ స్టాల్ ను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే,



**తొలి అక్షరం/ భూపాలపల్లి నవంబర్ 18: గణపురం** మండలంలోని చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహిస్తున్న మహిళలు ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ తో చేసిన తినుబండారాల స్టాల్ ను మంగళవారం వరంగల్ పార్లమెంట్ సభ్యులు డా. కడియం కావ్య, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు.మిల్లెట్ ఆధారిత ఆహార పదార్థాలతో మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగుతున్న తీరును ప్రశంశించారు. మహిళలు తయారు చేస్తున్న ఆరోగ్యకరమైన మిల్లెట్ ఉత్పత్తులను మరింతగా ప్రోత్సహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మిల్లెట్ యూనిట్ కార్యకలాపాలు, మహిళల తయారీ నైపుణ్యం, మార్కెటింగ్ అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఇలాంటి యూనిట్లు కీలక పాత్ర పోషిస్తాయని, జిల్లా స్థాయిలో మిల్లెట్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ నెలకొనేలా మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మహేంద్ర, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, డిఆర్డీఓ బాలకృష్ణ, జిల్లా అధికారులు, చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహణ మహిళలు రజిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావుకు స్వాగతం పలికిన భారాస శ్రేణులు

తొలి అక్షరం మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 18. మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ సభ్యులు తన్నీరు హరీష్ రావుకు భారాస నాయకులు పురుపాక సంఘ మాజీ వైస్ చైర్మన్ ఫరీద్ ఆధ్వర్యంలో భారాస ఘన స్వాగతం పలికారు. కొరివి మండలం రాజోలు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు తోట రవి మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి తిరిగి వెళ్లే క్రమంలో మహబూబాబాద్ చేరుకున్న హరీష్ రావును మహబూబాబాద్ మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్ స్థానిక వివేకానంద సెంటర్ నందు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ మొదలుకొని రాష్ట్ర



రాజకీయాల్లో ట్రబుల్ షూటర్ గా పేరొందిన హరీష్ రావు కు ఘన స్వాగతం పలికి గౌరవించినందుకు ఆనందాన్ని వ్యక్తం చేసిన ఫరీద్. ఈ కార్యక్రమంలో భారాస పార్టీ నాయకులు బండి వేంకన్న,దుగ్గి రాంగోపాల్, గోనె శ్రీపతి, కవిత , రాంజీ,కుక్కుముడి వేంకన్న, మహ్మద్ రఫిఖ్, విక్రమ్ షేక్ సాజిద్,నిలేష్ రాయ్,దుగ్గి రమేష్,దుగ్గి రవి,దుగ్గి సట్ల రాజు కూమార్,కార్తిక్, షేక్ జావిద్,నిలం యాదగిరి,జివన్ ,ప్రవిణ్,సయ్యద్ పాషా,మల్లం వంశీ,గుగులోతు శివ,సురేష్, యువరాజ్,అఖీల్,వంశీ, స్వాతి, శ్రీధర్,ఖాజపాష,అబ్బాస్, రాంచందర్,మోహసిన్,రజఖ్,గయాజ్,విరమల్లు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి పర్యవేక్షణలోనే ఉంది- వనరులు పుష్కలంగా ఉన్నాయి,నిబద్ధత అవసరం-ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**- అభివృద్ధి నిధులు వేరే ప్రాంతాలకు మళ్లిస్తే చర్యలు తప్పవు%-% ఎమ్మెల్యే గండ్ర హెచ్చరిక...**

**- విద్య, వైద్య రంగాల్లో డేటా స్పష్టత లేకపోవడం బాధాకరం %-%ఎంపీ ఆవేదన..**

**- సీఎస్ఆర్ నిధులను జిల్లా అవసరాలకే వినియోగించాలి %-% ఎమ్మెల్యే గండ్ర స్పష్టం**







తొలిఅక్షరం (నవంబర్19)భూపాలపల్లి కలెక్టరేట్:జిల్లాలో అభివృద్ధికి వనరుల కొరత లేదు, అయితే వాటిని సక్రమంగా ఉపయోగించేందుకు అధికారుల్లో నిబద్ధత అవసరమని వరంగల్ ఎంపీ, దిశాకమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. భూపాలపల్లి కలెక్టరేట్లో జరిగిన దిశా కమిటీ సమావేశంలో ఎంపీతో పాటు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ–, జిల్లా విద్యా హబ్గా ఎదగగల సామర్థ్యం ఉంది.కానీ ప్రణాళిక,పర్యవేక్షణ,నిబద్ధత లోపిస్తే నిధులు వృథా అవుతాయి లేదా తిరిగి వెళ్తాయి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాల్సిన అవసరం ఉందని, దయాలసిస్ వంటి కీలక సేవలు అందుబాటులోకి రావాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య,ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అందిస్తున్న సేవలు,పీఎం శ్రీ పాఠశాలల వివరాలు స్పష్టంగా చెప్పలేకపోవడం అధికారులు ఇంకా సిద్ధంగా లేరని వెల్లడిస్తోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా విద్యా రంగం అభివృద్ధి చెందాలంటే నిజమైన డేటా,నిజమైన కృషి అవసరమని అన్నారు.

సీఎస్ఆర్ నిధుల దుర్వినియోగంపై ఎమ్మెల్యే గండ్ర ఆగ్రహం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, మైనింగ్ సంస్థలు సింగరేణి, జెన్కో వేలకోట్లు సంపాదించి,ఈ ప్రాంత సమస్యలను పరిష్కరించడంలో భాగస్వామ్యం కావడం లేదని తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఆరోగ్యం, పాఠశాలలు, రోడ్ల అభివృద్ధి కోసం సీఎస్ఆర్ నిధులు ఇక్కడే ఖర్చు చేయాలి. ఇది ఎవరికి వ్యక్తిగత సొమ్ము కాదు. నిబంధనల ప్రకారం 10 కి.మీ పరిధిలో ప్రాథమిక అవసరాలకు నిధులు తప్పనిసరిగా వినియోగించాలి.అని స్పష్టంచేశారు.అలాగే రోడ్లపై విద్యుత్ పోల్స్ ఉండటం, ఆసుపత్రుల్లో వైద్యుల లేమి, పాఠశాలల్లో తగిన సదుపాయాల కొరతపై కేసీఆర్ ప్రభుత్వ కాలంలో అభివృద్ధి ఎలా జరిగిందో చూపించాలని అధికారులను ప్రశ్నించారు.

సమావేశంలో కీలక సూచనలు:

- ఆటిజం, ప్రత్యేక అవసరాలున్న పిల్లల ఆరోగ్య పరీక్షలు అంగన్వాడిల ద్వారా నిర్వహించాలి
- కెజిబివి పాఠశాలల్లో యోగా, స్వీయ రక్షణ శిక్షణ, రక్తహీనత నివారణ కార్యక్రమాలు తీసుకురావాలి
- మానిటరింగ్ లేని పనులు, ప్రారంభం కాని పనులకు పూర్తిసమాచారం సమర్పించాలని సూచన

ఈ సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ, డీఈఓ, డీఆర్డీఓ బాలకృష్ణ, సబ్ కలెక్టర్ మహేంద్ర, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే చేనేత కమిషనర్ కార్యాలయం ముందు ధర్నచేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలి

**చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలి**

**చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు**

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 18:చేనేత సమస్యల పరిష్కారం, ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యనికి నిరసనగా నవంబరు 20న చేనేత కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తెలియ చెయ్యాలని,చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామ చేనేత కార్మికుల సమావేశం జరిగింది. ఆయన పాల్గొని మాట్లాడుతూ చేనేత పరిశ్రమ రక్షణ, కార్మికుల సంక్షేమాన్ని,ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర పాలకులు విస్మరిస్తున్నారని విమర్శించ్చారు. ఎంతో నైపుణ్యం ప్రతిభ కలిగిన వస్త్రాలను తయారు చేసిన చేనేత కార్మికులు దేశంలోనే కాక, విదేశీ ప్రతినిధులు,ప్రముఖుల ప్రశంసలు పొంది ఎన్నో అవార్డులు అందుకున్న చరిత్ర మన చేనేత కార్మికులకు,చేనేత పరిశ్రమకు ఉందని,కాని చేనేత పట్ల పాలకుల నిర్లక్ష్యం,వైఫల్యాల వల్ల చేనేత రంగం పూర్తిగా నిర్వీర్యమైందని, సహకార వ్యవస్థ కుప్ప కూలి, నేసిన బట్టలు అమ్మకాలు లేక పొద్దంత పనిచేసిన పూట గడవక అప్పులపాలై ఆర్థిక ఇబ్బంధులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకు పనికల్పించే విధంగా సహకార వ్యవస్థను పునరుద్దరించి,వెంటనే చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ,నేతన్న భరోసా, అమలు చేస్తూ,నేతన్న బీమా, త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వ చెల్లింపులు జాప్యం లేకుండా చూడాలని కోరుతూ ఈ నెల 20న జరిగే కమిషనర్ కార్యాలయ ముట్టడిలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి కనివిప్పు కలిగేలా తమ నిరసన తెలియ జేయ్యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాలడుగు చేనేత సహకార సంఘం కార్యదర్శి ముషం సత్యనారాయణ,చేనేత కార్మిక సంఘం నాయకులు ముషం శ్రీనివాస్,ముషం స్వామి, ఎలగందుల అంబాదాసు, కూరపాటి బిక్షపతి,ముషం వెంకటయ్య,గుండు సావిత్రమ్మ, ముషం కవిత,తదితరులు పాల్గొన్నారు.



## సాయి బాబా కాలనీ శివాలయంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు

**శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నవితరణ చేసిన అంచ రాములు ముదిరాజ్ దంపతులు**

**కార్తీక మాసం పూజలో పాల్గొన్న కాలనీవాసులు,జర్నలిస్టులు**



**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్18** కార్తీక మాసం పురస్కరించుకొని గత నెల రోజులుగా వ్రతాలు నోములు శివరాధనలు నిర్వహిస్తూ ఆ పరమేశ్వరుని ధ్యానిస్తూ ఉంటారు మంగళవారం షాద్ నగర్ పట్టణంలోని  సాయిబాబా కాలనీలోని శివాలయంలో ఈరోజు పట్టణానికి చెందిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు అంచరాములు ముదిరాజ్ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాస పాధ్యమిని పురస్కరించుకుని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కి అభిషేకాలు, అలంకరణ చేశారు. అలాగే సాయిబాబా కాలనీకి చెందిన మహిళలు స్వామివారి సన్నిధికి చేరుకుని పూజలు నిర్వహించి దీపాలు వెలిగించారు. ప్రత్యేక పూజల అనంతరం అంచ రాములు ముదిరాజ్ దంపతులు భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం పురస్కరించుకొని అంచ రాములు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక మాసం పురస్కరించుకొని ప్రతిరోజు శివాలయంలో పూజలు నిర్వహిస్తూ కార్తీక మాసం చివరి రోజున భక్తులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటానని ఆ శివుని కరుణాకటాక్షాలు మా కుటుంబం పై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని ఎప్పుడు పదిమందికి సాయం చేస్తూ అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలని కోరుకుంటానని అన్నారు. శివాలయంలో అన్న వితరణ కార్యక్రమం పురస్కరించుకొని సాయిబాబా కాలనీకి చెందిన అభివృద్ధి కమిటీ సభ్యులు అందరూ పాల్గొని వనభోజనాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన పెద్దలు మాజీ కౌన్సిలర్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, డాక్టర్ వెంకన్న బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంగ మాధవ్ ముదిరాజ్, అలాగే ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పట్టణానికి చెందిన పలువురు జర్నలిస్టులు బైరమోని మహేష్, దిర్శనం శంకర్, మల్లేష్, షాద్ నగర్ చెస్ అకాడమీ చైర్మన్ వారణాసి జగన్ మరియు పలువురు కాలనీకి చెందిన ప్రముఖులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మాస్ యాంటీ డ్రగ్ ప్రతిజ్ఞ



తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 18ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మాస్ యాంటీ డ్రగ్ ప్రతిజ్ఞ ఫరూక్ నగర్ మండలం జడ్పీహెచ్ఎస్  చించోడు హైస్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థినిలు చదువులో, సమాజంలో వెనుకబడిపోతున్నారు. కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండాలి ఎవరైనా డ్రగ్స్ తీసుకోవాల్సిందిగా ప్రోత్సహించినట్లయితే సమాచారం అందిన వెంటనే 1098కి సమాచారం ఇవ్వవలసిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రతిజ్ఞ చేశారు

## గ్రీవెన్స్,ఉద్యోగవాణి కార్యక్రమం యధాతథం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 18:గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్,ఉద్యోగవాణి కార్యక్రమం యధాతధంగా ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు.తేది: 20-11-2025న గురువారం నిర్వహించే గ్రీవెన్స్,ఉద్యోగవాణి కార్యక్రమం యధావిధిగా ఉంటుందని ప్రజలు,ఉద్యోగులు  వారి యొక్క సమస్యలపై దరఖాస్తులను  స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలు  కలెక్టరేట్ కు వచ్చి ఫిర్యాదులు ఇవ్వవచ్చని  అన్నారు

## కాశ్మీర్‌లో ఇటీవలి ప్రమాదంలో మరణించిన సూర్యతండా గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ కుటుంబాన్ని ఆదుకునేందుకు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కీలక పాత్ర పోషించారు.



తొలి అక్షరం/ ఏన్కూర్18 నవంబర్ వాన్ భార్య బానోత్ రేణుకకు ఉద్యోగం కల్పించాలన్న తమ హామీని నిలబెట్టుకుంటూ,గౌరవ జిల్లా కలెక్టర్ తో స్వయంగా మాట్లాడి వెంటనే చర్యలు తీసుకునేలా చేశారు.సైనిక కుటుంబాలకు అండగా నిలిచి,బాధలో ఉన్న కుటుంబానికి ఉపాధి అవకాశాన్ని అందించడం ద్వారా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు  మాలోత్ రాందాస్ నాయక్  ప్రజలలో విశేషంగా ప్రశంసలు అందుకుంటున్నారు.

## దళితుల రక్షణ అంటే ఇదేనా..?

**షాద్ నగర్ ఎమ్మెల్యేకు బాధితులను పరామర్శించడానికి సమయం లేదా..?**

**రంగారెడ్డి జిల్లా సిపిఎం కార్యదర్శి పగడాల యాదయ్య**

**షాద్ నగర్ లో సిపిఎం, ఎస్ఎఫ్ఐల ఆందోళన**

**పోలీసులపై "ఎఫ్ఐఆర్" నమోదు చేయాలి**

**మొయినాబాద్, షాద్ నగర్ ఎస్సైలు తదితరులపై అట్రాసిటీ కేసు పెట్టాలి**

**ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసును వెంటనే విచారించాలి**

**రాజశేఖర్ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి**

**ఎల్లంపల్లి గ్రామాన్ని కలెక్టర్, పోలీస్ కమిషనర్ వెంటనే సందర్శించాలి**

**మృతుడి భార్యకు రూ. 50 లక్షల ఎక్స్గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 18**దళితుల సంక్షేమం అభివృద్ధి రక్షణ అని చెబుతున్న ప్రభుత్వం వాటి అమలు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దీనికి ఎల్లంపల్లి గ్రామ దళితుడు ఎర్ర రాజశేఖర్ కుల దురహంకార హత్యకు  బలైన సంఘటనే ఒక నిదర్శనమని సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య విమర్శించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో స్థానిక సిపిఎం పార్టీ నాయకులు ఎన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా షాద్ నగర్ చౌరస్తాపై ప్రభుత్వానికి పోలీసులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాజశేఖర్ హత్యకు సంబంధమున్న అదేవిధంగా నిర్లక్ష్యం వహించిన పోలీసులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని ప్రధానంగా డిమాండ్ చేస్తూ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భవిత కుటుంబాన్ని సందర్శించి ప్రభుత్వం తరపున భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఇంత పెద్ద సంఘటన జరిగినాక కూడా ఎమ్మెల్యే శంకర్ కు బాధితులను పట్టించుకునే సమయం లేకపోవడం బాధాకరమని జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ప్రధానంగా విమర్శించారు. ఎక్కడో దూరాన బస్సులో ప్రయాణికులు సజీవ దహనం అయితే వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శంకర్ తన నియోజకవర్గంలోని ఇంత పెద్ద సంఘటన జరిగితే స్పందించకపోవడం బాధాకరమని పగడాల యాదయ్య ఆవేదన చెందారు. సిపిఎం ఆందోళనను ఉద్దేశించి పగడాల యాదయ్య మీడియాతో మాట్లాడుతూ.. రాజశేఖర్ ను ఇన్నోవా వాహనంలోనే చిత్రహింసల గురిచేసి చంపి ఆ తర్వాత ఇతర ప్రాంతంలో దహనం చేయడం జరిగిందని మృతుడి భార్య పోలీసులకు 100 డయల్ చేసి ఫిర్యాదు చేసిందని ఆ తర్వాత పోలీస్ స్టేషన్లో దీనిపై అధికారులు విచారణ చేపట్టకుండా వదిలివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో వెంటనే పోలీసులు స్పందించి ఉంటే రాజశేఖర్ హత్యకు గురయ్యేవాడు కాదని పేర్కొన్నారు. ముఖ్యంగా మృతుడి సోదరుడు చంద్రశేఖర్ భవాని ప్రేమ వ్యవహారంలో తలదుర్చిన షాద్ నగర్ ఎస్సై శ్రీకాంత్ మరో సిబ్బంది, అదేవిధంగా మొయినాబాద్ ఎస్సై తదితరులు రాజశేఖర్ పట్ల దురుసుగా వ్యవహరించారని అతని వేదించారని తమ విచారణలో తెలిసిందని వీరిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అట్రాసిటీ కేసు కట్టాలని డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి గ్రామాన్ని పోలీసు కమిషనర్ వెంటనే సందర్శించాలని అదేవిధంగా జిల్లా కలెక్టర్ సైతం గ్రామాన్ని సందర్శించి దళితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మృతుని కుటుంబంలో భార్యకు ఒక ప్రభుత్వ ఉద్యోగం ఆ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని అదేవిధంగా అందరిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి సత్వర విచారణ జరపాలని పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో సిపిఎం పార్టీ ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని న్యాయపోరాటం పెద్ద ఎత్తున చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం దిగిరాకపోతే రాష్ట్రవ్యాప్తంగా కుల దురహంకార హత్య విషయంలో భారీ పోరాటాలను మలుచుతామని తెలిపారు.

**కులాంతర, మతాంతర వివాహాలు చేసుకునే ప్రేమికులకు రక్షణ కల్పించాలి**

కులాంతర మతంత్ర వివాహాలు చేసుకునే ప్రేమికులకు సంఘంలో సమాజంలో ప్రభుత్వాలు రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిపిఎం స్థానిక డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు డిమాండ్ చేశారు. సిపిఎం ఆందోళన సందర్భంగా ఆయన ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దళితుడు ఎర్ర రాజశేఖర్ ను అత్యంత క్రూరంగా హత్య చేసిన సంఘటనలో పోలీసుల పాత్ర పై సత్వర న్యాయవిచరణ జరపాలని డిమాండ్ చేశారు. మొయినాబాద్ అదేవిధంగా షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో బాధితుల పట్ల ఎస్ఐలు వ్యవహరించిన తీరు అదే విధంగా ప్రేమించిన యువతీ భవాని బంధువు, శ్రీరాములు బాధితులపై తీసుకువచ్చిన పోలీసు ఒత్తిడి తదితర అంశాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని వారి పేర్లను అట్రాసిటీ సెక్షన్ ఎఫ్ఐఆర్ లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చాక 142 కుల దృహంకార హత్యలు జరిగాయని ఇవి ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. సమాజంలో మేజర్ గా ఉన్న ప్రేమికులకు రాజ్యాంగం పరంగా వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ప్రభుత్వం  ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపకపోతే పెద్ద ఎత్తున డివిజన్ వ్యాప్తంగా భారీ ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఇంకా సిపిఎం నాయకులు  శ్రీను నాయక్,బీసా సాయిబాబు  ఈశ్వర్ నాయక్, కొంగరి నర్సింలు  ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, టౌన్ సెక్రటరీ శివ శంకర్, అర్షద్, మోహన్ కృష్ణ,రాజు, కృష్ణ, రమేష్, శ్రీను,మైలారం జంగయ్య కృష్ణయ్య రాములు  తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు  తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మాస్ యాంటీ డ్రగ్ ప్రతిజ్ఞ

**ఐసిడిఎస్ సూపర్వైజర్ వియాంటీ డ్రగ్స్ సోల్జర్‌లుగా మారాలి**

**షాద్ నగర్ ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ**

**పోలీస్ స్టేషన్ లో సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ**

**పోలీసు సిబ్బందికి ఏసిపి లక్ష్మీనారాయణ కీలక సూచనలు**

**డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని పోలీసులకు పిలుపు**



**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 18**డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే అందరి లక్ష్యమని సమాజంలో ప్రమాదకర మత్తు పదార్థాల విష వలయం నుండి యువతీ యువకులను ప్రజలను వీటి బారి నుండి తప్పించేందుకు ప్రతి పోలీసు యాంటీ డ్రగ్స్ సోల్జర్‌లుగా మారి విధి నిర్వహణలో చాక చక్యంగా వ్యవహరించాలని షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎస్. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో పట్టణ సీఐ విజయకుమార్ నేతృత్వంలో మత్తు పదార్థాల నిషేధానికి ఏసిపి లక్ష్మీనారాయణ పోలీసు సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది తమ విధినిర్వహణలో మత్తు పదార్థాల వినియోగంపై చకచక్యంగా వ్యవహరించి ఎప్పటికప్పుడు ఈ సమాచారాన్ని బాధ్యతగా ఉన్నతాధికారులకు చేరవేయాలి అన్నారు. డ్రగ్స్ ను నిషేధించడం నివారించడం ప్రధాన బాధ్యతగా ఉండాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు, యువత డ్రగ్స్ దూరంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి యువత భాగస్వామ్యం కావాలన్నారు. విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు, ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా, తరలించినా సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్‌రహిత సమాజంతో రాష్ట్రంలాగే దేశం ఉన్నతంగా ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా మారాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అందరూ కలిసి డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేశారు.జయలక్ష్మి ఆధ్వర్యంలో మాస్ యాంటీ డ్రగ్ ప్రతిజ్ఞ ఫరూక్ నగర్ మండలం జడ్పీహెచ్ఎస్ చించోడు హైస్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థినిలు చదువులో, సమాజంలో వెనుకబడిపోతున్నారు. కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండాలి ఎవరైనా డ్రగ్స్ తీసుకోవాల్సిందిగా ప్రోత్సహించినట్లయితే సమాచారం అందిన వెంటనే 1098కి సమాచారం ఇవ్వవలసిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రతిజ్ఞ చేశారు

## శ్రీ గిరీష్ సతీషన్ నాయర్ ఆధ్వర్యంలో.. ఘనం గా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 18**షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ (భిక్ష) కార్యక్రమం ఈరోజు ఘనంగా జరిగింది. తొలి అన్న ప్రసాద వితరణ దాతగా వీరన్నపేట వాస్తవ్యుల గిరమోని జ్యోతిసుదర్శన్ దంపతుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో బాతుక లక్ష్మయ్య గౌడ్ స్వామి, శేఖర్ స్వామి, నిరంజన్ స్వామి,అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, కార్యదర్శి రేటికల్ నందీశ్వర్ స్వామి,
కోశాధికారి దాస కృష్ణయ్య, మల్చలం మురళి, శ్రీనాథ్ స్వామి, ఈనాడు రాజేష్, శివ, యుగంధర్, టాప్సన్ వెంకటేష్, శివ మారుతీ గుడి సన్నిధానం స్వాములు ఆర్ ఎన్ రాజు స్వామి, వెంకటేష్ స్వామి,రాజేష్ స్వామి, రవి గౌడ్ స్వామి,రాజేంద్ర ప్రసాద్ స్వామి,పవన్ స్వామి,శరత్ స్వామి,గోలేపు రాఘవేందర్, రాకేష్,పాల్గొన్నారు.ముఖ్య సేవకులుగా గాంధీ నగర్ కాలనీకిలి చెందిన కోటిలింగం స్వామి, ఆర్కే రమేశ్, మిర్యానం ప్రదీప్,శ్రీకాంత్,శ్రీ చరణ్,సాయి రేవంత్,నవీన్,జ్ఞానేశ్వర్, మరియు భక్తులు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆసియాలో అతి ముఖ్యమైన భారతదేశంలోని అతిపెద్ద విద్యా సదస్సుకు హాజరైన అధ్యాపకుడు అర్థ శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 18**ఆసియాలోనే అతి ముఖ్యమైనదిగా పిలవబడే దేశం లోనే పెద్దదైన విద్యాసదస్సు ఈరోజు ఢిల్లీలో ప్రారంభమైంది. దీనికి తెలంగాణ రాష్ట్రం నుంచి మొగిలిగిద్ద వాసి ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్  డాక్టర్ సామ రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఇందులో ప్రపంచ దేశాల్లోని అత్యంత ముఖ్యమైన విద్యా మార్పులు బోధన మార్పులు, మెలుకువలు ప్రదర్శిస్తారు. అలాగే ప్రపంచం లోని వివిధ దేశాల విద్యా ప్రతినిధులు హాజరయ్యారు.అమెరికాలో టీచర్ ఉద్యోగాలు పొందాలంటే  సులువు అతిశే జైన్  సురాస ఇంటర్నేషనల్ టీచర్ కెరియర్ ప్రతినిధి. తెలంగాణలో టీచర్లు ముందుకు వస్తే వారికి నామినల్ ఫీస్ తో ట్రైనింగ్ ఇచ్చి ఇంగ్లాండ్ లో  ఉద్యోగాలు కల్పిస్తాం రవీందర్ రెడ్డితో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి జస్టిన్ స్పెన్సివిక్. అలాగే జర్మనీ విద్యాసంస్థ ప్రతినిధి లూకాస్ నుల్లి కూడా తెలంగాణలో అడిగిన వారికి ఒకేషనల్ టీచర్స్ కి సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. ప్రపంచంలోనే చాలా దేశాలు తమ విద్యార్థులకు అందిస్తున్న టెక్నాలజీని బోధన పద్ధతులను , ప్రదర్శించే అతిపెద్ద ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్స్ ఢిల్లీలోని యశో భూమి లో ఏర్పాటు చేశారు. ఈ పెద్ద విద్యా ప్రదర్శనకు హాజరైన డాక్టర్ సామ రవీందర్ రెడ్డి బ్రిటిష్ విద్య ప్రతిదులను కన్సల్టె మాట్లాడితే వారు తెలంగాణలో ఎవరైనా టీచర్లు ముందుకు వస్తే వారికి నామినల్ ఫీస్ తో ట్రైనింగ్ ఇచ్చి లండన్ పాఠశాలలలో  ఉపాధ్యాయ వృత్తిలో అవకాశాలు కూడా కల్పిస్తామని చెప్పడం జరిగింది. అలాగే కోరుకున్న ప్రాంతంలో డిగ్రీ కళాశాలలో, పాఠశాలల్లో కొలాబరేషన్ చేసుకుని బోధకులకు శిక్షణ కూడా ఇస్తామని పేర్కొన్నారు.అలాగే అమెరికా లో టీచర్ ఉద్యోగాలు పొందాలంటే అమెరికాలో ఆన్లైన్లో మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ చేస్తే అక్కడ ఉద్యోగాలు పొందడానికి తగిన బోధన సహా సహకారాలు అందిస్తామని సురాస ఇంటర్నేషనల్ టీచర్ కెరియర్ ప్రతినిధి అతిషే జైన్ తెలిపారు.ఇక్కడ ప్రదర్శనలో రోబో టీచర్ ప్రత్యేక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అత్యంత కష్టమైన సిలబస్ బోధించడానికి, ప్రత్యేక అంశాలు పొందించడానికి ఈ రోబో టీచర్  ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు.ఇందులో వివిధ దేశాల్లో హైస్కూల్లో, కాలేజీ స్థాయిలలో అమలు చేస్తున్న బోధనలోని పద్ధతులను ఇక్కడ ప్రదర్శిస్తారు. అలాగే ప్రపంచంలోనే వివిధ దేశాల విద్యాసంస్థ ప్రతినిధులు సందర్శించి వారికి కావాల్సిన టెక్నాలజీని పొందే అవకాశం ఇక్కడ ఉంది. ఇందులో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్యలో వాడేటువంటి కొత్త కొత్త టెక్నాలజీల ను ప్రదర్శించి వాటి ద్వారా అవసరమైన వారికి డెమోలు కూడా ఇస్తున్నారు.

## విద్యార్థులు ప్రణాళికతో చదివి విజయం సాధించాలి.

**పాఠశాలను తనిఖీ చేసిన డిఈవో సుశీంద్ర రావ్**



**తొలి అక్షరం/ఫరూక్ నగర్,నవంబర్ 18**విద్యార్థులు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని విద్యార్థులకు సూచించారు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)సుశీంద్ర రావ్...మంగళవారం స్తానిక ఏంఈవో మనోహర్ తో కలసి పట్టణ కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)సుశీంద్ర రావ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో భాగంగా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.ఆపై హైస్కూల్ తరగతులను సందర్శించి,ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ,,,10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## రాపోలు ప్రకాష్ మరణించడం  బాధాకరం - ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 18:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన రాపోలు ప్రకాష్ అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అతని మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.రాపోలు ప్రకాష్ మరణించడం బాధాకరమన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.